నేటి కందం- నేటికి అందం

అంబను దలచి గృహము-శశి
బింబముగా జేయగలుగు వినయాత్ములకై
దంబములకు దూరంబుగ
ప్లంబింగు దినమ్ము జరుపవలయును ధృతిలోన్ !!

(మార్చి 11 ప్రపంచ ప్లంబింగు దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

కాళేశ్వరం కుంగుబాటు
కారణాలు ఎవరివైనా
సాగు నీరు అందకుంటే
సమస్యే కదా చివరికైనా
బాగుచేయ తాత్సారం
బదునామే సర్కారుకు
అందరినీ రెచ్చగొట్టే
అవకాశమే ఇక కారుకు

-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 11-3-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:170 పేజీలు:6 వెల: రూ.1/-

కేంద్ర వివక్షతోనే ఆర్థిక సంక్షోభం - కేటీఆర్ గురించి మాట్లాడడం వేస్ట్: రేవంత్ రెడ్డి

-కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ..
-హక్కుల కోసం పోరాడదాం అంటే..
-విపక్షాలు కుంటి సాకులతో దూరం
-సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 10: కేసులకు భయపడే కేటీఆర్ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. నేరాలు చేసే వాళ్లే కేసులకు భయపడతారని, తాను కాదని తెల్చి చెప్పారు.. రేవంత్ టీడీఆర్ స్కామ్ చేయనున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ, అసలు కేటీఆర్ గురించి మాట్లాడటం వేస్ట్ అని అన్నారు.

కిషన్ రెడ్డి గారూ.. మీరు తెచ్చిన మెట్రో ఎక్కడ .

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి మెట్రో తానే తీసుకొచ్చానని చెప్పుకుంటున్నారని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు తీసుకొస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తామని అన్నారు. ఎనిమిది మంది బిజెపి ఎంపిలున్నా రాష్ట్రానికి ఒక్క పైసా తీసుకురాలేదని రేవంత్ మండి పడ్డారు.. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నా ఎటువంటి ప్రయోజనం లేదన్నారు..

అభివృద్ధి కోసం అఖిల పక్షం నిర్వహిస్తే ..

రాష్ట్ర అభివృద్ధి కోసం అఖిలపక్ష భేటీ నిర్వహిస్తే.. రాలేదని దుయ్యబట్టారు రేవంత్. హైదరాబాద్ కు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వస్తే ఈటల వచ్చారు కానీ కిషన్ రెడ్డి రాలేదని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అఖిల పక్షంపై ఆలస్యంగా సమాచారం ఇచ్చారనే అనుకుందామని.. మరి ఖట్టర్ కూడా ముందుగా సమాచారం ఇచ్చి వచ్చారా అని సెటైర్లు వేశారు. రాష్ట్రాలను కేంద్ర సమానంగా చూడటం లేదని అంటూ గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారని, తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత.. తిరిగి కేంద్ర తమకు కేటాయిస్తున్న నిధులపై తాన చర్చకు సిద్ధమని పేర్కొన్నారు రేవంత్ ..

దేశ వ్యాప్తంగా చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు

హైదరాబాద్, మార్చి 10:దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై ఐటి సోదాలు చేపట్టారు.. తెలంగాణ , ఏపీ , ఢిల్లీ , ముంబై , బెంగుళూరు , చెన్నై లో ఏకకాలంలో ఐటి అధికారులు నేటి ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించినట్టు సమాచారం. కాగా నీట్, జేఈఈ వంటి పరీక్షల కోసం ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో జాయిన్ చేస్తూ ఉంటారు. అయితే గత కొంతకాలంగా ఈ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో పలువురు తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి భారీగా ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏకకాలంలో దేశంలోని పలు నగరాలలో ఉన్న ఈ కాలేజీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. అదేవిధంగా పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలపై సీఎస్ ఉన్నతాధికారులతో సమీక్షా

హైదరాబాద్, మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:: ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

కోర్సు తీర్పు గర్వంగా ఉంది - రంగనాథ్

హైదరాబాద్, మార్చి 10:మిరియాలగూడలో జరిగిన ప్రణయ్ పరువు హత్య కేసులో కోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో దర్యాప్తు అధికారి నల్గొండ మాజీ ఎస్పీ, ప్రస్తుత్తం హైడ్రాకు చీఫ్ గా ఉన్న రంగనాథ్ స్పందించారు. ఈ తీర్పుతో ఓ పోలీస్ దర్యాప్తు అధికారిగా గర్వపడుతున్నానని, సంతోషపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కేసు దర్యాప్తు ఏకంగా ఏడేళ్ల పాటు సాగిందని, 1600 పేజీల ఛార్జ్‌షీట్ తయారు చేయడానికి తొమ్మిది నెలలు పట్టిందని ఆయన తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్, టెక్నాలజీ ఎనాలసిస్, హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా దర్యాప్తు జరిగిందన్నారు. మొత్తం 67 మంది సాక్షులను విచారించి వారి స్టేట్మెంట్లను రికార్డు చేశామని చెప్పారు.

పరువు హత్య, కాంట్రాక్ట్ హానర్ కిల్లింగ్ కేసును చాలెంజ్‌గా తీసుకొని దర్యాప్తు జరిపాం. ప్రాసిక్యూషన్ టీమ్, మా పోలీస్ బృందాలన్నీ నిరంతరం పర్యవేక్షణలో పనిచేశాయి. 2018లోనే ఈ కేసు కష్టతరమని భావించి, హానర్ కిల్లింగ్ కేసును సీరియస్‌గా తీసుకున్నట్లు అప్పటి ఎస్పీ , ఇప్పటి హైడ్రా చీఫ్ రంగనాథ్ గుర్తు చేశారు. కేసు విచారణలో ఎలాంటి తప్పులూ దొర్లకుండా చూసుకున్నామన్నారు. ప్రణయ్ హత్య కేసులో కరుడుగట్టిన నేరగాళ్లు అస్గర్ అలీ, అబ్దుల్లా బారీ ఇన్వాల్వ్ అయ్యారు. వారిని కూడా పట్టుకొని విచారించామన్నారు. నిందితులు రైలులో పారిపోక ముందే తమ బృందాలు వారిని పట్టుకున్నాయని వివరించారు.

కేసు దర్యాప్తు పట్ల అనేక ఆరోపణలు వచ్చాయి. కానీ, మా బృందం కఠినంగా పనిచేసింది. ఒక లక్ష్యంతో, ప్రాపర్‌గా కేసు బిల్డ్‌అప్ చేశాం. ఈ రోజు గౌరవ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఈ తీర్పును స్వాగతిస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి మర్డర్స్ చేస్తే శిక్ష తప్పదని ఈ తీర్పు ద్వారా రుజువైందని ఏవీ రంగనాథ్ అన్నారు.

ఆన్‌లైన్ గేమ్స్‌కు మరో యువకుడు బలి

కరీంనగర్, మార్చి 10: ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై మరో యువకుడు బలయ్యాడు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామానికి చెందిన సిరికొండ తిరుపతిరావు అనే వ్యక్తికి బీఎస్సీ అగ్రికల్చర్ మూడో సంవత్సరం చదువుతున్న సిరికొండ నిఖిల్ రావు (22) ఒకే కొడుకు ఉన్నాడు. అయితే నిఖిల్ రావు గత కొంతకాలంగాఆన్‌లైన్ గేమ్స్ కు బానిసై అప్పులు చేశాడు. ఒక్కగానొక్క కొడుకు కావడంతో బయట పరువు పోతున్న ఉద్దేశంతో తిరుపతిరావు ఇటీవల రూ.4 లక్షల ఇతరులకు చెల్లించాడు. అప్పటి నుంచి నిఖిల్ ను ఇంటి వద్ద ఉంచుతున్నారు.

అయితే పరీక్షలు ఉన్నాయని చెప్పడంతో తన తండ్రి తిరుపతి రావు సోమవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కరీంనగర్ బస్టాండ్ లో హైదరాబాద్ బస్సు ఎక్కించిన తన తండ్రి కూరగాయలు తీసుకొని మార్కెట్‌లో అమ్మకోవడానికి వెళ్ళాడు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తిరుపతిరావు కౌలుకు చేస్తున్న జాప రవీందర్ రెడ్డి అనే రైతు వ్యవసాయ బావిలో స్థానికులకు వ్యక్తి మృతదేహం కనిపించడంతో సమాచారం అందించగా కుటుంబ సభ్యులు చేరుకొని పరిశీలించగా నిఖిల్ రావుగా గుర్తించారు. నిఖిల్ రావు తండ్రి తిరుపతి రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్ఎండీ ఎస్సై వివేక్ కేసు నవోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారులను ఇబ్బంది పెట్టడం మానండి..

-అధికారులకు తలసాని వార్నింగ్

హైదరాబాద్, మార్చి 10:నిరుపేదలైన ఫుట్‌పాత్ వ్యాపారులను ఇబ్బందులు పెట్టడాన్ని అధికారులు మానుకోవాలని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని అధికారులను హెచ్చరించారు.

రాంగోపాల్‌పేట, నల్లగుట్ట తదితర ప్రాంతాలకు చెందిన ఫుట్‌పాత్ వ్యాపారులు, జీహెచ్ఎంసీ షాపుల్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారు సోమవారం నాడు వెస్ట్ మారేడ్‌పలి కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడే వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు అద్దెలు పెంచుతామని అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఓఎం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పేద వర్గాలకు చెందిన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.

నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాల నుంచి ఫుట్‌పాత్‌లపై , తోపుడు బండ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తలసాని తెలిపారు. వారికి జీవనాధారం లేకుండా చేసి వారి కుటుంబాలను రోడ్ల పాలు చేస్తారా? అని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి తప్ప.. అసలు వ్యాపారాలే చేసుకోకుండా ప్రయత్నించడం తగదని సూచించారు. అసలే వ్యాపారం జరగక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉఊఓఅ అధికారులు షాపుల అద్దెలను పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఃఖీూ ప్రభుత్వ హయాంలోనే ఉఊఓఅ షాపుల అద్దెలను పెంచాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారని తెలిపారు. కానీ పేద వర్గాలను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అద్దె పెంపు ప్రతిపాదనలను తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షాపుల అద్దెలను ఒక్కసారిగా మూడు రెట్లు పెంచిందని, ఇది పేదలకు ఆర్థికంగా ఎంతో భారం అని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు తమ వైఖరిని మార్చుకోకపోతే వ్యాపారులకు మద్దతుగా ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

మహిళలలకు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన

రంగా రెడ్డి మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని, మహిళలలకు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన సాదించాలని హెయిల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్, ఫసుటినా ఫౌండేషన్, పిల్లర్మాత ఫౌండేషన్, డాక్టర్ కాకుమాను జ్యోతి అన్నారు. సోమవారం ఉప్పర్ పల్లి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవవీడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి కాకుమాను జ్యోతి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రేయసంగించారు. మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ఎన్నో సమస్యలు, హత్యలు మానభంగాలు అదృశ్యం ఇలా ఎన్నో రకాలుగా మహిళలు పురుషాధిక్య ఆధిపత్యంలో నలిగిపోతున్నారు. ఈ నేపద్యం లో మహిళలు సంఘటితమై పొరతాయటం చేయాలని పిలుపనిచ్చారు.

పసుపునకు కనీసం మద్దతు ధర చెల్లించాలని నిజామాబాద్‌లో రైతుల భారీ ధర్నా

నిజామాబాద్, మార్చి 10: పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.

నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు. ఏసీ రూములలో కూర్చునే అధికారులకు రైతుల బాధలు పట్టవా అని ప్రశ్నించారు.

నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు రావడంతో ఆశపడి, మార్కెట్లో మంచి మద్దతు లభిస్తుందని ఇక్కడికి వస్తే ఇక్కడున్న వ్యాపారులు నాణ్యత సరిగా లేదన్న కారణంగా నిండా ముంచుతున్నారని ఆరోపించారు. పసుపునకు కనీస మద్దతు ధర రూ.15 వేలు వస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుందని అన్నారు. దాదాపు గంటకు పైగా రైతులు ధర్నా చేయడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ స్థంబించిపోయింది.

కలెక్టర్ వస్తేనే ధర్నాను విరమిస్తామని స్పష్టం చేయడంతో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వచ్చి రైతులను సముదాయించారు. మార్కెట్లో వచ్చిన పసుపును పరిశీలించేందుకు మార్కెట్ యార్డుకు రావాలని కోరగా రైతులు ధర్నాను విరమించారు. మార్కెట్ యార్డులో పసుపును పరిశీలించిన అదనపు

హైదరాబాద్‌లో దక్కన్ పాజిటివ్ మెంటల్ హెల్త్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జాతీయ సమావేశం

హైదరాబాద్, మార్చి 10: మార్చి 7, 2025న,(మనస్సుకు మార్పు – భవిష్యత్తుకువెలుగు యొక్క"మైండ్‌స్పేస్: సైకాలజీ ఫర్ ది నెక్స్ట్ జనరేషన్" అనే అంశంపై మొదటి జాతీయ సమావేశం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షురాలు సునంద రవి స్వాగతంముఖ్య అతిథిగా డా.సురేష్ కుమార్ మురుగేసన్ ప్రసంగం ఆద్యంతం మానసిక ఆరోగ్యం వృద్ధి చెందే సానుకూల మార్పు సాకారం అయ్యే భవిష్యత్తు వైపు ప్రయత్న లోపం లేకుండా ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారుసంప్రదాయ విధానాలను ప్రస్తావిస్తూ మానసిక ఆరోగ్య సవాళ్లపై ఇంకా మానసిక ఆరోగ్యానికి కొత్త దారులు!" అనే సంకల్పంతో, ఈ సమావేశం మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహిం చేందుకు, భవిష్యత్తు తరాలకు సంక్షేమాన్ని అందించేందుకు బలమైన వేదికగా నిలిచింది. అతిథులు డాక్టర్ బి.కె. పాండియమణి, డాక్టర్ నేహా గాలా, డాక్టర్ శ్రీప్రియ షాజీ, సుబ్రమణియన్ అనంతనారాయణన్, గోపాల్‌నైర్ రాజలక్ష్మి,రాజేంద్ర కుమార్ కపూర్ , తదితరులు పాల్గొనడం ఈ కార్యక్రమం వాలెడిక్టరీ సెషన్, నెట్‌వర్కింగ్, అవార్డుల, సర్టిఫికెట్ల పంపిణీతో ముగిసింది. ఈ సభ నిర్వహణ పి. జ్యోతి రాజా నిర్వహించిన తీరు అభినందనీ మంటూ కొనియాడారు. జ్యోతిరాజా స్పందిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంలో అంకితభావంతో పనిచేసిన పి. దినకర రావు, కీర్తి సుధామణి, కళ్యాణి గరిమెళ్ళ, మధురిమ మోపిదేవి, డాక్టర్ అర్చన వేదాంతం, జి. రాజ్యలక్ష్మి , శారదాశృంగేరి తదితరనిర్వాహక బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

తిరుమలేశుడి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్, మార్చి 10: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి దంపతులు ఇవాళ సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామి వారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. పద్మా దేవేందర్‌రెడ్డి కుమారుడు పునీత్‌రెడ్డి, కోడలు దీపిక రెడ్డితో పాటు బంధువులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

మానవత్వాన్ని బోధించడమే మతం యొక్క అభిమతం !

(11 మార్చి "వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్" సందర్భంగా)

మతాలన్నీ మానవత్వాన్ని మాత్రమే బోధిస్తాయి. పరమత సహనం, శాంతియుత పౌర సమాజ జీవనం, వివిధ మతాల పట్ల అవగాహన కలిగి ఉండడం మనందరి కనీస భాధ్యత. ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా ప్రజలు పాటించే ఇస్లామ్ పౌర సమాజంలో నిగూఢంగా దాగి ఉన్న సంస్కృతి, వారసత్వం, విశ్వ శాంతియుత సహజీవనం లాంటివి ఇతర మతస్తులతో పాటు వివిధ ప్రాంతాల ఇస్లామ్ మతస్థులు కూడా ఒకరినొకరు అర్థం చేసుకోవాలని లక్ష్యంతో అమెరికన్ రచయిత, సినీ నిర్మాత జావేద్ మహమ్మద్ చొరవతో ప్రతి ఏట 11 మార్చి రోజున "వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్" పాటించడం 2010 నుంచి జరుగుతున్నది. కళలతో విషయ అవగాహన జరుగుతుందని, మత ప్రచారాలకు సినిమాలు కూడా ఉపయోగపడతాయని, పలు వేదికల్లో చర్చల ద్వారా మత సారాలను తెలుసుకోవచ్చనే భావనలకు రూపంగా ఈ వేదికలు పని చేస్తున్నాయి. కాలీగ్రఫీ లేదా చేతి వ్రాత ఆధారంగా కూడా ఖురాన్ బోధనలను, అరాబిక్ సామెతలు ప్రచారం చేయడం జరుగుతున్నది. ఇస్లామ్‌లోని మత వైవిధ్యాలు, విలక్షణతలు తెరపై చూపడంలో సఫలీకృతం అయిన ఆస్కార్ అవార్డు విజేత అస్గర్ ఫరాదీ లాంటి సినీ నిర్మాతల కృషి కూడా మరువలేనిది.

వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్-2025:

వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్-2025 వేదికగా వివిధ మతాలు/సమ్మకాల మధ్య అవగాహన వారధి కట్టం నిరంతరం జరగాలి. ప్రాంతాలను బట్టి ఇస్లామ్ పాటించే వారి సంస్కృతి, ఆచార వ్యవహారాల్లో ఉన్న సారూప్యతలు, తేడాలను కూడా అర్థం చేసుకోవడానికి ఈ వేదికలు ఉపకరిస్తున్నాయి. ప్రపంచ ముస్లిమ్‌ల మధ్య నెలకొన్న వ్యత్యాసాలను చెరిపివేస్తూ చర్చలతో సమైక్య భావనలకు పట్టం కట్టడానికి సినిమాలు, కళలను మాధ్యమంగా తీసుకోవాలి. ముస్లిమ్‌ల వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, వివాహ వేడుకలు, ఇతర ఆచార వ్యవహారాల్లో ఉన్న తేడాలను ఆకళింపు చేసుకొని ఏకం కావడానికి ఈ దినోత్సవం వినియోగపడాలి. 'ముస్లిమ్' అంటే "దేవుడికి సమర్పణ" అని, 'ఇస్లామ్' అంటే " (దేవుడికి) లొంగిపోవడం" అని తెలుసుకోవాలి. ప్రవక్త దేవుడి మధ్య జరిగిన సంభాషణగా "ఖురాన్"ను గుర్తిస్తారు. నేడు ముస్లిమ్‌ల్లో షియా, సున్నీలుగా విడిపోయి ఉన్నారు. వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్ వేదికగా విద్యాలయాలు, ప్రార్థనామందిరాలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల్లో పౌర సమాజ అవగాహనలు నిర్వహించడం జరుగుతున్నది. డిజిటల్ యుగంలో భూమి కుగ్రామం అయిన వేళ మతం కన్న మానవత్వం మిన్నయని, సుఖజీవ నానికి శాంతి మంత్రం జరిపించాలని తెలుసుకొని మసులుకుందాం, మానవత్వానికి పట్టం కడదాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నారీ శక్తి పెరుగుతోంది.. ప్రతి భయం, సందేహాన్ని అధిగమిస్తోంది: ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 10:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు గుజరాత్‌లోని నవ్‌సారిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో హాజరైన తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రత్యేకమైన రోజున దేశంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహా కుంభమేళాలో గంగా మాత ఆశీస్సులు పొందానని, ఈ రోజు మాతృశక్తి మహా కుంభమేళాలో ఆశీర్వాదం పొందానని ఆయన తెలిపారు. ఈ రోజు గుజరాత్‌లో జీ-సఫాల్ (జీవనోపాధిని పెంపొందించడానికి అంత్యోదయ కుటుంబాల కోసం గుజరాత్ పథకం), జీ-మైత్రి (గ్రామీణ ఆదాయాన్ని పెంచేందుకు ప్రజలకు గుజరాత్ అందించే మెంటార్‌షిప్ అండ్ యాక్సిలరేషన్) అనే రెండు పథకాలను ప్రారంభించిన విషయాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. వివిధ పథకాల నిధులను నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశామని, ఈ విషయంలో ప్రతిఒక్కరిని అభినందిస్తున్నట్లు తెలిపారు.

ఈ రోజు మహిళలకు అంకితమని అన్న ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తాను డబ్బు పరంగా కాకుండా కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీస్సుల వల్ల ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా భావిస్తున్నానని సగర్వంగా పేర్కొన్నారు. "ఈ ఆశీర్వాదాలు నాకు గొప్ప బలం, సంపద, రక్షణ కవచం" అని ఆయన ప్రధానంగా అన్నారు.

మహిళలను గౌరవించే ప్రాముఖ్యతను ప్రస్తావించిన ప్రధాని ఇది సమాజం, దేశం అభివృద్ధికి ఇదే మొదటి అడుగు అని అన్నారు. "దేశం వేగవంతంగా పురోగతి చెందేందుకు భారత్ ఇప్పుడు మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో నడుస్తోంది" అని పేర్కొన్నారు. మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం.. ఈ రెండింటికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం గురించి మాట్లాడిన ఆయన వాటిని 'ఇజ్జత్ ఘర్' లేదా 'డిగ్నిటీ హౌస్‌లు'గా అభివర్ణించారు. ఇవి కోట్లాది మంది మహిళల గౌరవాన్ని పెంచినట్లు తెలిపారు. మహిళలకు కోట్లాది బ్యాంకు ఖాతాలు తెరవడం, వారిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావటం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. వంట విషయంలో పొగ కష్టాల నుంచి మహిళలను కాపాడేందుకు ఉజ్వల సిలిండర్లను అందించటం గురించి కూడా మాట్లాడారు. పనిచేసే మహిళల ప్రసూతి సెలవులను ప్రభుత్వం 12 వారాల నుంచి 26 వారాలకు పెంచిందని ఆయన పేర్కొన్నారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం చేయాలనే ముస్లిం సోదరీమణుల డిమాండ్‌ను ప్రభుత్వం గుర్తించి.. లక్షలాది ముస్లిం సోదరీమణుల ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాన్ని రూపొందించిందని వివరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అమల్లో ఉన్నప్పుడు మహిళలు అనేక హక్కులను కోల్పోయారని గుర్తు చేసిన ఆయన.. రాష్ట్రం వెలుపల ఎవరినైనా పెళ్లి చేసుకుంటే పూర్వీకుల ఆస్తిపై హక్కును కోల్పోయేవారని, ఆర్టికల్ 370 రద్దుతో జమ్ముకశ్మీర్ మహిళలు ఇప్పుడు తమ హక్కులను పొందుతున్నారని వ్యాఖ్యానించారు.

సమాజంలోని వివిధ స్థాయిల్లో.. ప్రభుత్వంలో, పెద్ద సంస్థల్లో మహిళలకు పెరుగుతున్న అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించిన మోదీ.. "రాజకీయాలు, క్రీడలు, న్యాయవ్యవస్థ లేదా పోలీసు.. ఇలా ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. 2014 నుంచి కీలక పదవుల్లో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వం అత్యధిక సంఖ్యలో మహిళా మంత్రులను చూసిందని, పార్లమెంటులో మహిళల ఉనికి కూడా పెరిగిందని తెలిపారు. 2019లో 78 మంది మహిళా ఎంపీలు ఎన్నికయ్యారని, 18వ లోక్‌సభలో 74 మంది మహిళా ఎంపీలు సభలో ఉన్నారని తెలిపారు. న్యాయవ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని, జిల్లా కోర్టుల్లో వారి సంఖ్య 35 శాతానికి పైగా ఉందన్నారు. పలు రాష్ట్రాల్లో సివిల్ న్యాయమూర్తులుగా కొత్తగా నియమితులైన వారిలో 50 శాతానికి పైగా మహిళలే ఉన్నారని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద అంకుర వ్యవస్థను కలిగిన భారత్‌లో దాదాపు సగానికి పైగా అంకురాల్లో నాయకత్వ స్థానాల్లో మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రధాన అంతరిక్ష యాత్రలకు నాయకత్వం వహించిన మహిళా శాస్త్రవేత్తల గణనీయమైన కృషిని ఆయన ప్రస్తావించారు. ప్రపంచంలోనే అత్యధిక మంది మహిళా పైలట్లు భారత్‌లో ఉండటం గర్వకారణమన్నారు. మహిళా పోలీసు అధికారులు, అధికారులు భద్రతా ఏర్పాట్లలో ఉన్న ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో మహిళల పాత్రను గుర్తించారు. స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలతో తాను అంతకు ముందు జరిపిన సంభాషణను పంచుకున్నారు. వారి ఉత్సాహం, ఆత్మవిశ్వాసం భారత మహిళల బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పం నెరవేరుతుందని, ఈ లక్ష్యసాధనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని ఆయన పునరుద్ఘాటించారు.

మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి గుజరాత్ ఒక ప్రధాన ఉదాహరణ అని అన్న ప్రధాని మహిళల బలం, కృషితో తయారై విజయవంతమైన సహకార నమూనాను రాష్ట్రం దేశానికి అందించిందని తెలిపారు. అమూల్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపును, గుజరాత్ గ్రామాలకు చెందిన లక్షలాది మంది మహిళలు పాల ఉత్పత్తిని ఒక విప్లవంగా మార్చిన తీరును ప్రధానంగా తెలిపారు. గుజరాతీ మహిళలు తమను తాము ఆర్థికంగా బలోపేతం చేసుకోవడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని అన్నారు. గుజరాతీ మహిళలు ప్రారంభించిన లిజ్జత్ పాపడ్ ఇప్పుడు వందల కోట్ల బ్రాండ్‌గా మారినట్లు యజమానులయ్యారని తెలిపారు. దేశవ్యాప్తంగా గ్రామాలకు నీరందించిన జల్ జీవన్ మిషన్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావడంపై గురించి కూడా మాట్లాడారు. గత ఐదేళ్లలో వేలాది గ్రామాల్లోని 15.5 కోట్ల ఇళ్లకు పైపుల ద్వారా నీరు చేరిందని, ఈ మిషన్ విజయవంతం కావడంలో మహిళా జల కమిటీల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ నమూనా గుజరాత్‌లో ఆవిర్భవించిందని ఇప్పుడది దేశవ్యాప్తంగా నీటి సంక్షోభాన్ని పరిష్కరిస్తోందని వివరించారు. నీటి ఎద్దడి సమస్య గురించి మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి ప్రధానంగా ప్రస్తావించారు. కేంద్ర జల్ శక్తి మంత్రి శ్రీ సీ.ఆర్. పాటిల్ నేతృత్వం లో దేశవ్యాప్తంగా "వాననీటిని ఒడిసి పట్టండి" అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. వర్షపు నీరు పడే చోటనే సంరక్షించడం ద్వారా వృథాగా వెళ్లకుండా నిరోధించడానికి ఉద్దేశించినది ఇది. వర్షపు నీటిని పొదుపు చేసేందుకు చెరువులు, చెక్ డ్యాంలు, బోరుబావులను పునరుద్ధరించటం, సామాజిక ఇంకుడు గుంతలు సహా 5 వేలకు పైగా ప్రాజెక్టులను పూర్తి చేసిన నవ్‌సారి మహిళల కృషిని కొనియాడారు. నవ్‌సారిలో ఇప్పటికీ వందలాది నీటి సంరక్షణ ప్రాజెక్టులు కొనసాగు తున్నాయని, ఒకే రోజులో 1,000 ఇంకుడు గుంతలను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. వర్షపునీటి సంరక్షణ, నీటి సంరక్షణ విషయంలో గుజరాత్‌లోని ప్రముఖ జిల్లాలలో నవ్‌సారి జిల్లా ఒకటి అని అన్న ఆయన.. వీటికి సంబంధించి సాధించిన విజయాలకు గాను నవసారి తల్లులు, సోదరీమణులు, కుమార్తెలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

"గుజరాత్ మహిళల బలం, వారి సహకారం ఒక్క రంగానికే మాత్రమే పరిమితం కాలేదు" అని తెలిపిన ఆయన.. గుజరాత్ పంచాయితీ ఎన్నికలలో 50% సీట్లు మహిళలకు రిజర్వ్ చేసినట్లు పేర్కొన్నారు. ప్రధానిగా తనను దిల్లీకి పంపినప్పుడు అదే అనుభవాన్ని, నిబద్ధతను దేశ వ్యాప్తంగా తీసుకొచ్చినట్లు తెలిపారు. కొత్త పార్లమెంటులో ఆమోదం పొందిన మొదటి బిల్లు మహిళా సాధికారతకు ఉద్దేశించినదేనని, దీనిని నారీ శక్తి వందన్ అధినియం అని పిలుస్తున్నామని, ఈ బిల్లును సాధారణ గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన రాష్ట్రపతి ఆమోదించారని సగర్వంగా పేర్కొన్నారు. ఇక్కడ హాజరైన మహిళల్లో ఒకరు ఎంపీ లేదా ఎమ్మెల్యే అయి వేదికపై కూర్చునే రోజు ఎంతో దూరంలో లేదని విశ్వసం వ్యక్తం చేశారు.

భారతదేశం ఆత్మ గ్రామీణ భారతంలో ఉందన్న మహాత్మా గాంధీ వ్యాఖ్యలను ఉటంకిస్తూ "గ్రామీణ మహిళల సాధికారతలోనే గ్రామీణ భారత ఆత్మ దాగి ఉంది" అని అన్నారు. మహిళల హక్కులు, అవకాశాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని, ఈ ఆర్థిక పురోగతికి లక్షలాది మహిళలు పునాదులు వేశారన్నారు. ఈ ఘనత సాధించటంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, మహిళా స్వయం సహాయక సంఘాల పాత్ర గణనీయమైనదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మహిళలు 90 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలను నడుపుతున్నారని, ఒక్క గుజరాత్‌లోనే 3 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ లక్షలాది మహిళల ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని..వారిని "లాఖ్ పతి దీదీలు'' చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 1.5 కోట్ల మంది మహిళలు 'లాఖ్ పతి దీదీలు'గా మారారని, వచ్చే ఐదేళ్లలో మొత్తం 3 కోట్ల మంది మహిళలను 'లాఖ్ పతి దీదీ'లుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

ఒక సోదరి "లాఖ్ పతి దీదీ"గా మారినప్పుడు మొత్తం కుటుంబం రాత మారుతుందని అన్న మోదీ.. మహిళలు తమ పనిలో ఇతర గ్రామీణ మహిళలను భాగస్వాములను చేస్తారని, క్రమంగా ఇంటి ఆధారిత పనిని ఆర్థిక ఉద్యమంగా మారుస్తారని అభిప్రాయపడ్డారు. స్వయం సహాయక సంఘాల సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం గత దశాబ్దంలో వాటికి సంబంధించిన బడ్జెట్‌ను ఐదు రెట్లు పెంచిందని, ఈ స్వయం సహాయక బృందాలకు రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు కొత్త నైపుణ్యాలను పెంపొందించుకు నేందుకు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో అనుసంధానం చేసేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. దేశంలోని మహిళలు ప్రతి అనుమానాన్ని, భయాన్ని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. 'డ్రోన్ దీదీ' పథకాన్ని ప్రారంభించినప్పుడు డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతను గ్రామీణ ప్రాంతాల్లో ఉపయోగించటంపై చాలా మందికి సందేహాలు ఉండేవన్నారు. అయితే సోదరీమణులు, కుమార్తెల ప్రతిభ, అంకితభావంపై తనకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు. నేడు 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొత్త విప్లవాన్ని తీసుకువస్తోందని.. ఈ మార్పునకు నాయకత్వం వహిస్తోన్న మహిళలకు మంచి ఆదాయాన్ని అందిస్తోందని ఆయన అన్నారు. 'బ్యాంక్ సఖి', 'బీమా సఖి' వంటి పథకాలు గ్రామాల్లో మహిళలకు కొత్త అవకాశాలను కల్పించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం లక్షలాది మహిళలను అనుసంధానిస్తూ, వారి ఆదాయాన్ని పెంచుతూ 'కృషి సఖి', 'పశు సఖి' వంటి కార్యక్రమాలను ప్రారంభించారని, ప్రభుత్వ చర్యల వల్ల గుజరాత్‌లో వీలైనంత ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. మరో 10 లక్షల మంది మహిళలను "లాఖ్ పతి దీదీలు" గా మార్చే కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు శ్రీ భూపేంద్ర భాయ్ పటేల్, గుజరాత్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

ప్రధాన మంత్రిగా ఎర్రకోట నుంచి చేసిన తన మొదటి ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పునరుద్ఘాటించిన మోదీ.. మహిళలపై నేరాలను నిరోధించడానికి, మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి కుమార్తెలను మాత్రమే కాకుండా కుమారులకు కూడా దిశానిర్దేశం చేయాల్సిన ప్రాముఖ్యతను ప్రధానంగా చెప్పారు. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసిందని, వారిపై నేరాలను నిరోధించేందుకు చట్టాలను కఠినతరం చేస్తోందన్నారు. మహిళలపై తీవ్రమైన నేరాలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా 800 కోర్టుల ఏర్పాటుకు ఆమోదం లభించిందని, వీటిలో చాలా వరకు ప్రస్తుతం పనిచేస్తున్నాయని వివరించారు. అత్యాచారం, పోక్సోకు సంబంధించిన సుమారు మూడు లక్షల కేసుల పరిష్కారాన్ని ఈ కోర్టులు వేగవంతం చేశాయి. అత్యాచారం వంటి హేయమైన నేరాలకు మరణశిక్ష విధించే నిబంధనను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన పునరుద్ఘాటించారు. 24 గంటలూ పనిచేసే మహిళా హెల్ప్ లైన్‌ను బలోపేతం చేయడం, మహిళల కోసం ఒకే దగ్గర అన్నీ లభించే కేంద్రాలను ఏర్పాటు చేయటం గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఇలాంటి కేంద్రాలు దేశవ్యాప్తంగా 800 పనిచేస్తున్నాయని, 10 లక్షల మంది మహిళలకు సహాయం అందిస్తున్నాయని వివరించారు.

వలసవాద చట్టాలను తుడిచివేస్తూ కొత్తగా అమలు చేసిన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్) మహిళల భద్రతకు సంబంధించిన నిబంధనలను మరింత బలోపేతం చేసిందని.. మహిళలు, పిల్లలపై నేరాలను పరిష్కరించడానికి ప్రత్యేక అధ్యాయాన్ని జోడించిందని ప్రధానం గా చెప్పారు. బాధితులకు న్యాయం అందటంలో తరచూ జాప్యం జరుగుతోందన్న ఆవేదనలో నిజం ఉందన్న ఆయన.. ఈ సమస్యలను పరిష్కరించడానికి భారతీయ శిక్షాస్మృతి ప్రకారం అత్యాచారం వంటి ఘోరమైన నేరాలకు 60 రోజుల్లో అభియోగాలు నమోదు చేసి, 45 రోజుల్లో తీర్పు వెలువరించాలనే నిబంధన ఉన్నట్లు వివరించారు. కొత్త చట్టాల వల్ల ఎక్కడి నుంచైనా ఈ-ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసే వెసులుబాటు కలుగుతుందని, దీంతో పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవడం సులభమవుతుందని అన్నారు. ఏ మహిళ అయినా అఘాయిత్యాలకు గురైతే జీరో ఎఫ్ఐఆర్ నిబంధన ప్రకారం ఏ పోలీస్ స్టేషన్లోనైనా ఎఫ్ఐ ఆర్ దాఖలు చేయొచ్చు. అంతేకాకుండా అత్యాచార బాధితుల వాంగ్మూలాలను ఆడియో-వీడియో మార్గాల ద్వారా పోలీసులు నమోదు చేయొచ్చని, దీనికి చట్టబద్ధ గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. బాధితులకు గణనీయమైన మద్దతు దొరికేలా వైద్యులు మెడికల్ రిపోర్టులు పంపే సమయాన్ని 7 రోజులుగా నిర్ణయించినట్లు తెలిపారు.

లక్షన్నర కోట్లు అప్పు చేశారు..ఆ డబ్బుకు లెక్కలు చెప్పండి: కవిత డిమాండ్

-రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎమ్మెల్సీ కవిత విమర్శలు.
-తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని వ్యక్తి రేవంత్ రెడ్డి
-గడిచిన 15 నెలల్లో 1,52,918 కోట్ల అప్పు తీసుకొచ్చారు.
-వాటి ఖర్చు వివరాలు చెప్పాలని రేవంత్ రెడ్డికి కవిత డిమాండ్
-కేసీఆర్ తెచ్చిన అప్పులకు పూర్తి లెక్కలు చెబుతాము.

హైదరాబాద్, మార్చి 10: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. 15 నెలల్లో రూ ఒక లక్ష 50 వేల కోట్ల అప్పు అంటూ ఆరోపించారు. తెలంగాణ భవన్ లో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రం రూ.1.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వివాహం చేసుకునే మహిళలకు 10 గ్రాముల బంగారం, యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, రూ.4,000 పెన్షన్ వంటి కీలక వాగ్దానాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.

తెలంగాణ రాష్ట్రం సాధన కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ పేగులు తెగేలా పోరాడిందని, అప్పటి కష్టం మరువలేనిదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కొన్ని సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఆ పోరాటంలో కొంతమందికి మాత్రం ఎలాంటి పాత్రా లేదని ఆమె పేర్కొన్నారు. జరుగుతోందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం ప్రతినెల రూ. 18,800 కోట్లు ఉంటుందని ఆమె తెలిపారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల రూ. 3,000 కోట్లు ఖర్చు చేస్తున్నదని అన్నారు.

గడిచిన 15 నెలల్లో 1,52,918 కోట్ల అప్పు తీసుకొచ్చారని, ఆ డబ్బులు ఎటు పోయాయో ప్రజలకు వివరించాలని కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ తెచ్చిన అప్పులకు పూర్తి లెక్కలు చెబుతామంటూ ఆమె స్పష్టం చేశారు.

మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే: నీలం మధు ముదిరాజ్..

హైదరాబాద్, మార్చి 10: విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు. ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులపై సుజనా చౌదరి సమీక్ష

విజయవాడ, మార్చి 9 : ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు శాశ్వత ప్రాతిపదికన మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఆలయ అధికారులతో చర్చించి సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. దుర్గమ్మ ఆలయం అభివృద్ధిపై ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు..

సమీక్షలో ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ అధికారులు. టెక్నికల్ టీమ్ పాల్గొన్నారు.. కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, చేపట్టబోయే పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు.. వివిధ పనులకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా అధికారులకు పలు సూచనలు చేశారు.

రాబోయే శతాబ్దం అవసరాలకు తగ్గట్లుగా దుర్గగుడి ఘాట్ రోడ్, శాశ్వత క్యూలైన్ల నిర్మాణం, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడానికి వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ఎస్కలేటర్ల నిర్మాణం వంటి విషయాలపై చర్చించారు.

వచ్చే విజయదశమి నాటికి మౌలిక సదుపాయలను మెరుగుపరచాలని కోరారు. భక్తులకు విశ్రాంతి గదులు, కాటేజీలు లాంటివి నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.. అన్ని శాఖల సమన్వయంతో మాస్టర్ ప్లాన్ ను పగడ్బంది గా రూపొందించాలని కోరారు

కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె వి ఎస్ ఆర్ కోటేశ్వరరావు, వైకుంఠేశ్వరరావు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ హెచ్ ఓ డి శ్రీనివాస్, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు, టెక్నికల్ టీం సిబ్బంది బోరా శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్లో కుప్పకూలిన లిఫ్ట్- ఆరుగురికి గాయాలు

హైదరాబాద్, మార్చి 10: హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో లిఫ్ట్ ప్రమాదం చోటు చేసుకుంది. యూనిసన్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో జరిగిన ఈ ప్రమాదంలో మొదటి అంతస్తులో ఉన్న లిఫ్ట్ వైర్ తెగిపోవడంతో, లిఫ్ట్ ఒక్కసారిగా గ్రౌండ్ ఫ్లోర్‌కు పడిపోయింది. ఈ ఘటన సమయంలో లిఫ్టులో 13 మంది ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. పాఠశాల యాజమాన్యం గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించింది. అక్కడ వారికి చికిత్స అందిస్తున్నారు

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెం

కరెప్షన్ అనేది ఒక జబ్బు.. దాన్ని అంతం చేయాల్సిందే - చంద్రబాబు

అమరావతి, మార్చి 10:ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వివిధ పథకాల లబ్దిదారులకు ఆయా పథకాలు అందేలే అధికారులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.

ఎపి సచివాలయంలో నేడు ఆయన రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖల్లో సేవలపై వచ్చిన రిపోర్టులపై సమీక్ష నిర్వహించారు. వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, పలు సూచనలు చేశారు. పదే పదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యతలను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సూచించారు. కింది స్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అధికారులను ఆదేశించారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని దాన్ని పూర్తిగా నివారించాల్సిందేనని సీఎం వ్యాఖ్యానించారు. ఈ రివ్యూ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రి అనగాని సత్యప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వన్యమృగాల సంరక్షణలో ఎప్పటికీ అగ్రగామిగా భారత్ -ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 10:భారత్‌లో వన్యప్రాణి వైవిధ్యం సమృద్ధిగా ఉందని, ఇక్కడి సంస్కృతి వన్యమృగాలను గౌరవిస్తుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "మనం మన వన్యప్రాణులను పరిరక్షించుకోవడంతోపాటు భూగ్రహం చాలా కాలం పాటు మనుగడలో ఉండేటట్లు మన వంతు తోడ్పాటును అందించడంలో అన్ని దేశాల కన్నా ముందు నిలుద్దాం" అని శ్రీ మోదీ అన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని ఒక సందేశాన్ని పొందుపరుస్తూ ఇలా పేర్కొన్నారు:

"వన్యప్రాణుల ప్రేమికులకు గొప్ప వార్త! భారత్‌లో వన్యప్రాణి వైవిధ్యం సమృద్ధిగా ఉండడంతోపాటు ఇక్కడి సంస్కృతి వన్యమృగాలను గౌరవిస్తూ వస్తోంది. మనం మన అటవీజంతువులను పరిరక్షించుకో వడంతోపాటు, భూగ్రహం చాలా కాలం పాటు మనుగడలో ఉండేటట్లుగా మన వంతు తోడ్పాటును అందించడంలో కూడా అన్ని దేశాల కన్నా ముందుందాం."

తొలి 'అస్మిత' సమాచార పత్రాన్ని సంయుక్తంగా ఆవిష్కరించిన కేంద్ర మంత్రి, ఒలింపిక్ షట్లర్ గోపీచంద్

న్యూఢిల్లీ, మార్చి 10:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణలోని కన్హా శాంతివనంలో ఇవాళ ప్రత్యేక సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడలు-యువజన వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ సహా రాష్ట్ర క్రీడా మంత్రులు, క్రీడాకారులు పాలుపంచుకున్నారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ- "ఈ సైకిల్ ర్యాలీ మన నారీశక్తి సామర్థ్యానికి ఒక ఉదాహరణ. క్రీడారంగంలోనే కాకుండా అన్నింటా మహిళల దృఢ సంకల్పం, నాయకత్వం, నైపుణ్యానికి ఇది నిదర్శనం" అని వ్యాఖ్యానించారు.

అమెరికాలోని లాస్‌ఏంజెలిస్‌లో నిర్వహించే 2028 ఒలింపిక్ క్రీడలకు సన్నాహకాల దిశగా కన్హా శాంతివనంలో వివిధ రాష్ట్రాల క్రీడాశాఖ మంత్రులు, కీలక భాగస్వాములతో మేధామథన శిబిరం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో దీనికి అనుబంధంగా ప్రత్యేక సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఒలింపిక్స్ సన్నద్ధతతోపాటు భారత్‌లో 2036 ఒలింపిక్స్ నిర్వహణకు ప్రతిపాదనలు సమర్పించే అంశం పైనా ఈ శిబిరంలో చర్చించారు. ఆరోగ్య-ఆధ్యాత్మిక కార్యకలాపాల కేంద్రమైన కన్హా శాంతివనం సభ్యులు కూడా ఈ సైకిల్ ర్యాలీలో అమితా సక్తితో పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'అస్మిత' పేరిట రూపొందించిన తొలి సమాచార పత్రాన్ని డాక్టర్ మన్సుఖ్ మాండవీయతోపాటు క్రీడాశాఖ కార్యదర్శి శ్రీమతి సుజాత చతుర్వేది, మాజీ ఒలింపియన్-బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్ సహా ప్రముఖ క్రీడాకారులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ప్రభుత్వం 2021లో 'మహిళల కోసం క్రీడలు' పేరిట ప్రారంభించిన కార్యక్రమ విశేషాలను ఈ సమాచార పత్రం వివరిస్తుంది. 'అస్మిత' లీగ్ పోటీలకు అద్భుత ఆదరణను, క్రీడలను వృత్తిగా స్వీకరించడం ద్వారా యువతుల జీవితాలు రూపాంతరం చెందే తీరును ఈ పత్రం ప్రస్ఫుటం చేస్తుంది.

సైనా నెహ్వాల్, పి.వి.సింధు వంటి ఒలింపిక్ విజేతలకు శిక్షణ ఇచ్చిన పూర్వ ఆల్-ఇంగ్లాండ్ ఛాంపియన్ గోపీచంద్ మాట్లాడుతూ- "దేశం కోసం ఒలింపిక్ పతకాలు సాధించినవారిలో మహిళల సంఖ్యే అధికం. అందువల్ల వారిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ నేపథ్యంలో క్రీడల భవిష్యత్తుపై చర్చతోపాటు మన ఒలింపిక్ కలల సాకారం దిశగా 15 మంది క్రీడా మంత్రులు డాక్టర్ మాండవీయతో సమావేశం కావడంలో 'అస్మిత' ఓ గొప్ప వేదికగా మారింది. ఇది నిజంగా గొప్ప కార్యక్రమం. దీనికింద సముచిత కార్యక్రమాలకు రూపకల్పన చేయడమేగాక సవ్యంగా అమలు చేయడం అవశ్యం" అన్నారు.

కన్హా శాంతివనంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీకి గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ మహిళా శిక్షణార్థులు, పారిన్ పారాలింపిక్స్-2024 కాంస్య పతక విజేత దీప్తి జీవన్జీ, గౌరవనీయ అస్సాం క్రీడా మంత్రి శ్రీమతి నందిత గోర్లోసా నాయకత్వం వహించారు.

డాక్టర్ మన్సుఖ్ మాండవీయ కూడా ఈ ర్యాలీలో పాల్గొంటూ- ఆరోగ్యకర జీవనశైలి దిశగా సైక్లింగ్‌ను ఒక అలవాటుగా మార్చుకోవడంలోని ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించారు. డాక్టర్ మాండవీయ నేతృత్వంలో ప్రారంభమైన 'సందేస్ ఆన్ సైకిల్' (ఆదివారాల్లో సైకిల్ ప్రయాణం) కార్యక్రమం దేశవ్యాప్త ప్రజాదరణ పొందింది. నిత్య జీవితంలో సైక్లింగ్‌ను దినచర్యగా మార్చుకోవడాన్ని ఇది ప్రోత్సహిస్తుంది.

"సైక్లింగ్ అనేది ఒక అభిరుచిగా, అలవాటుగా, ఊబకాయం-జీవనశైలి వ్యాధులపై పోరాడే సాధనంగా మారాలి. ఈ దిశగా ప్రతి ఆదివారం కనీసం ఒక గంట శరీర దృఢత్వ సాధనకు కేటాయించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఫిట్ ఇండియా' ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పౌరులందరికీ నా విజ్ఞప్తి" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

కన్హా శాంతి వనంలో ఉషోదయాన.. ఉల్లాస శీతల పవనాల మధ్య.. భానుడి కిరణాల నులివెచ్చని స్పర్శను ఆస్వాదిస్తూ.. నిండు పసుపు వర్ణం పరిసరాలను కమ్ముకోగా ఎంతో ఉత్సాహంతో 3 కిలోమీటర్ల దూరం ఈ సైకిల్ ర్యాలీ సాగింది.

ఈ సందర్భంగా శ్రీమతి గోర్లోసా మాట్లాడుతూ- "దాదాపు మూడు దశాబ్దాల తర్వాత నేను మళ్లీ సైకిల్ సవారీ చేశాను. ఇది నాకెన్నో మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చింది. నేను కూడా సైకిల్ తొక్కుతానని డాక్టర్ మాండవీయ చెప్పినపుడు, కాదనలేకపోయాను.. అందుకు నేనేమీ చింతించడం లేదు. మహిళా దినోత్సవం నాడు అదొక ప్రత్యేకానుభూతి మాత్రమే కాదు.. సైక్లింగ్ అంటే దృఢత్వం.. మన శక్తి స్రవంతిని క్రమబద్ధం చేసే ఉత్తమ మార్గమనే సందేశంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను." అన్నారు.

'అస్మిత' గురించి:

అస్మిత' (మహిళలకు ప్రేరణద్వారా క్రీడాలక్ష్యాల సాధన) అంటే- లీగ్‌లు, పోటీల ద్వారా మహిళా లోకంలో క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమం. 'క్రీడా భారతం' (ఖేలో ఇండియా) పథకంలో భాగంగా లింగభేదంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం దీన్ని చేపట్టింది. ఆ మేరకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్-ఎస్ఎఐ) జాతీయ, జోన్ల స్థాయిలో జాతీయ క్రీడా సమాఖ్య ద్వారా బహుళ వయోవర్గాల మధ్య 'ఖేలో ఇండియా' మహిళా లీగ్‌ల నిర్వహణకు తోడ్పడుతుంది. ఇది 2021లో ప్రారంభం కాగా, లీగ్‌లతోపాటు క్రీడలలో మహిళల భాగస్వామ్యం పెంచడం సహా దేశవ్యాప్తంగా కొత్త ప్రతిభాన్వేషణకు వేదికగా ఇది ఉపయోగపడుతోంది.

యానిమేషన్ రంగంలో సృజనాత్మకత-ఆవిష్కరణలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, మార్చి 10:యానిమేషన్ రంగంలో భారత కథకులకు ప్రాచుర్యం, సాధికారత కల్పన లక్ష్యంగా వినూత్న రీతిలో యానిమేషన్ చిత్రనిర్మాణ పోటీ నిర్వహణ పూర్తియింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలో భాగంగా తమ సృజనాత్మకత-ఆవిష్కరణాత్మకత ప్రదర్శించేందుకు చిత్రనిర్మాతలకు అవకాశం లభించింది. ప్రేక్షకులను ఆకట్టుకునే అసలుసిసలు యానిమేషన్ చిత్రాల ప్రదర్శనకు ఇదొక వేదిక. 'వరల్డ్ ఆడియో విజువల్- ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్)లో భాగంగా వినూత్న సహకార ఒప్పందం ద్వారా యానిమేషన్ రంగంలో అగ్రగామి సంస్థ 'డాన్సింగ్ ఆటమ్స్'తో కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ ఈ పోటీల నిర్వహణకు జట్టుకట్టింది.

'వరల్డ్ ఆడియో విజువల్-ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్) ప్రారంభ సంచికలో భాగంగా మీడియా-వినోద రంగాలు ఏకీకృతమయ్యే ప్రత్యేక 'కూడలి-విభాగాల వేదికగా 'వేవ్స్' ఉపయోగపడుతుంది. అంతర్జాతీయ మీడియా-వినోద పరిశ్రమ దృష్టిని భారత్ వైపు మళ్లించడం, భారతీయ మీడియా-వినోద రంగం విస్తృత ప్రతిభాపాటవాలతో దాన్ని అనుసంధానించడమే ఈ కీలక ప్రపంచ స్థాయి కార్యక్రమ లక్ష్యం.

ముంబయిలోని 'జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్-జియో వరల్డ్ గార్డెన్స్'లో 2025 మే 1 నుంచి 4 వరకు 'వేవ్స్' కొనసాగుతుంది. "బ్రాడ్‌కాస్టింగ్-ఇన్ఫోటైన్‌మెంట్, ఎవిజిసి-ఎక్స్‌ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ), డిజిటల్ మీడియా-ఇన్నోవేషన్, ఫిల్మ్స్ (చలనచిత్రాలు)" నాలుగు కీలక మూలస్తంభాలుగా 'వేవ్స్'కు రూపకల్పన చేశారు. భారత వినోద పరిశ్రమ భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా ప్రపంచవ్యాప్త అగ్రగాములు, సృష్టికర్తలు, సాంకేతిక నిపుణులను 'వేవ్స్' సమీకృతం చేస్తుంది.

యానిమేషన్ చిత్ర నిర్మాణ పోటీ

మాస్టర్ క్లాసులు - మెంటార్‌షిప్: నిపుణులు నిర్వహించే వేదికలు, వ్యక్తిగత మార్గదర్శకత్వం ద్వారా పోటీదారులు తమ మూలభావనను మెరుగుపరచుకుంటారు.

తుది ప్రదర్శన కార్యక్రమం: వరల్డ్ ఆడియో విజువల్-ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)లో తుది ప్రదర్శనతో పోటీ ముగుస్తుంది.

నగదు బహుమతులు: గెలుపొందిన ప్రాజెక్టుల నిర్మాతలకు రూ.5 లక్షల దాకా నగదు బహుమతులు లభిస్తాయి.

ప్రయాణ అవకాశం: విజేతలకు 2025 మే 1 నుంచి 4 వరకూ ముంబయిలో నిర్వహించే 'వేవ్స్' వేడుకలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

పరిశ్రమ అగ్రగాముల ముందు ప్రదర్శన: తుది దశకు చేరిన పోటీదారులు తమ చిత్రాలను చలనచిత్ర-టీవీల నిర్మాతలు, పెట్టుబడిదారులు పరిశ్రమ అగ్రగాముల ఎదుట ప్రదర్శించే అవకాశం లభిస్తుంది.

అంతర్జాతీయ ప్రాచుర్యం: విజేతల కథలు, చిత్రాలకు జాతీయ, అంతర్జాతీయ మీడియా ద్వారా విశేష ప్రాచుర్యంతోపాటు విస్తృత గుర్తింపు కూడా లభిస్తుంది.

యానిమేషన్ రంగంలో ఔత్సాహికులే కాకుండా నిపుణులు కూడా తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు ఈ యానిమేషన్ చిత్రనిర్మాణ పోటీ ఒక విశిష్ట అవకాశం. నిపుణుల మార్గదర్శకత్వం, మాస్టర్ క్లాస్‌ల తోడ్పాటుతో పరిశ్రమ అగ్రగాములకు తమ ప్రాజెక్టులను ప్రదర్శించే వీలు కలుగుతుంది కాబట్టి, మరింత ప్రయోజనం పొందుతారు. ఇక విజేతలకు అద్భుతమైన బహుమతులేగాక ప్రపంచవ్యాప్త గుర్తింపు కూడా లభిస్తుంది.

ఆవిష్కర్తలు తమ సృజనాత్మకతను రుజువు చేసుకునే అమూల్య వేదికను ఈ యానిమేషన్ చిత్రనిర్మాణ పోటీ సమకూరుస్తుంది. అలాగే మార్గదర్శకత్వం, మాస్టర్‌క్లాస్ ద్వారా పరిశ్రమ అగ్రగాములకు తమ చిత్రాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుంది. తుది ఎంపిక దగ్గర పడుతున్న నేపథ్యంలో భారత యానిమేషన్ రంగంలో సృజనాత్మకత- ఆవిష్కరణలను ఈ పోటీ ఇతోధికంగా ప్రోత్సహిస్తోంది.

తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం



తిరుపతి, మార్చి 10:తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. ముందుగా సాయంత్రం 6 గంటలకు సీత లక్ష్మణ ఆంజనేయ సమేత రామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది.

ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. తొలిరోజు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి భక్తులను ఆశీర్వదించారు.

వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఈ ఈలు సుబ్రహ్మణ్యం, సుధాకర్, డి ఈ చంద్రశేఖర్, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలనపై వ్యతిరేకత

-కాంగ్రెస్ పాలనలో గ్రేటర్ ప్రజలకు తప్పని తిప్పలు
-తాగునీటి వెతలు.. కరెంటు కోతలతో జనం అవస్థలు
-పారిశ్రామిక కాలుష్యంతో అల్లాడుతున్న శివారు కాలనీలు
-నిత్యం ఏదో ఒక సమస్యతో రోడ్డెక్కుతున్న కాలనీ వాసులు
-సర్కారు తీరుపై వెల్లువెత్తుతున్న నిరసనలు

హైదరాబాద్, మార్చి 10:కాంగ్రెస్ సర్కార్ తీరుతో గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే పలు కాలనీల వాసులు మంచినీరు, కరెంటు కోతలు, కాలుష్యంతో అల్లాడుతున్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో పక్కా ప్రణాళికతో నగర ప్రజలకు సీజన్‌తో సంబంధం లేకుండా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ఏలుబడిలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కరెంటు కోతలపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ సర్కారుపై మీమ్స్‌తో సెటైర్లు వేస్తున్నారు. ఎండాకాలంలో నీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక రూపొందించకపోవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. బండ్లగూడ పద్మశ్రీ హిల్స్ కాలనీ వాసులు రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. నిజాంపేట, బాచుపల్లి, ప్రగతి నగర్‌లో పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఇలా గ్రేటర్ పరిధిలో ప్రజలు ప్రభుత్వంపై నిరసన గళం ఎత్తుతున్నారు.

హామీలొద్దు..మంచినీళ్లివ్వండి

బండ్లగూడ: బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. పద్మశ్రీ హిల్స్ కాలనీవాసులు రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షకు దిగారు. ఆదివారం బీజాపూర్ ప్రధాన రహదారిపై బిందెలతో మహిళలు ధర్నా నిర్వహించారు. తమ కాలనీకి నీరు సరఫరా చేసేంత వరకు ధర్నాను విరమించేది లేదన్నారు. కాలనీలో సుమారు 1200 కుటుంబాలు నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు అనేకమంది ప్రజా ప్రతినిధులు అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.

హామీలు వద్దు..

పద్మశ్రీ హిల్స్ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో బీజాపూర్ ప్రధాన రహదారిపై బైఠాయించడంతో కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ అక్కడికి చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. ఆగ్రహించిన కాలనీవాసులు 'హామీలు మాకు వద్దు సార్' అంటూ సమాధానం ఇవ్వడంతో పాటు వెళ్లిపోవాలని సూచించారు. కాగా , జ్ఞానేశ్వర్ అధికారులతో వెంటనే ఫోన్లో మాట్లాడారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం అవసరమైన నిధులను కేటాయించేందుకు మంత్రులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.

కారు- ట్రక్కు ఢీ -8మంది దుర్మరణం

మధ్యప్రదేశ్, మార్చి 10:మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో నేడు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా మరో 13మంది గాయపడ్డారు. ఈ సోమవారం తెల్లవారుజామున అతి వేగంగా వెళ్తున్న కారు, ట్రక్కును బలంగా ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందారు.

మరో 13 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. సిద్ధి-బహ్రీ రోడ్డులోని ఉపని గ్రామం సమీపంలోని పెట్రోల్ పంపు సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

కాగా ఈ ప్రమాదంపై డీఎస్పీ గాయత్రి తివారీ మాట్లాడుతూ.. నిన్న రాత్రి సిద్ధిలో కారు ట్రక్కును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. నిన్న రాత్రి 2 గంటల ప్రాంతంలో, ఉట్ని పెట్రోల్ పంప్ సమీపంలో బల్కర్, కారు మధ్య జరిగిన ప్రమాదం గురించి తమకు సమాచారం అందిందని చెప్పారు.

అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు : దొంతి మాధవరెడ్డి

హైదరాబాద్, మార్చి 10: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ మేరకు నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. ఈ ఇండ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందన్నారు.

ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

అమరావతి, మార్చి 10: జిల్లా కేంద్రమైన నంద్యాల నుంచి గుంటూరుకు వెళ్లే గూడ్స్ రైలు ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గాజులపల్లె రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రైళ్లు రాకపోకలను నిలిపి వేశారు. నంద్యాల నుంచి గిద్దలూరు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న గాజులపల్లె ఆర్ ఎస్ స్టేషన్ వద్ద ఈ సంఘటన జరిగింది. అధికారులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలిస్తున్న రు. నూతన మిషన్ల ఏర్పాటుతో పట్టాలు తప్పిన గూడ్స్ రైలును యధాలాపంగా పట్టాలపై ఉంచేందుకు క్రేన్ల సహాయంతో అధికారులు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయత్నం చేస్తున్నారు. సిమెంటు లోడ్ తో వెళ్తున్న ఈ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.

ఎల్‌పీ 2028 సన్నద్ధతపై దృష్టి సారించిన రెండు రోజుల సెషన్: 2036 ఒలింపిక్స్ ఆతిథ్య ప్రణాళికపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 10:రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల క్రీడా మంత్రులు, ఇతర ముఖ్య భాగస్వాముల రెండు రోజుల చింతనా శిబిరం నేడు హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. 2036 వేసవి ఒలింపిక్స్‌ను భారత్‌లో నిర్వహించే కలను సాకారం చేయడానికి, 2028 లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి సమష్టి దృష్టికోణం అవసరమని సమావేశం ఏకగ్రీవంగా అంగీకారానికి వచ్చింది.

ఈ రెండు రోజుల మేధోమథన సమావేశాలకు నేతృత్వం వహించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, ఈ చింతనా శిబిరంలో జరిగిన చర్చలు కాన్ఫరెన్స్ రూమ్ నాలుగు గోడల మధ్య పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. దేశ నిర్మాణంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తున్న 2047 నాటికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వికసిత భారత్ దార్శనికతను సాకారం చేయడానికి అవి ఉత్ప్రేరకంగా పని చేయాలని ఆయన కోరారు. దేశ నిర్మాణంలో క్రీడల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.

కన్హా శాంతి వనంలో చింతనా శిబిరం మొదటి రోజున, రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం మధ్య చర్చలు క్రీడల అభివృద్ధి, నిర్వహణపై కేంద్రీకృతమయ్యాయి. రెండో రోజున చర్చలలో పాఠశాల క్రీడలను ప్రోత్సహించ డానికి, సమర్థులైన కోచ్ లను తయారు చేయడానికి, అథ్లెట్ల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని భాగస్వాములు అంగీకరించారు.

శక్తివంతమైన యంత్రాంగం ద్వారా ప్రతిభను గుర్తించే ప్రక్రియ వేగంగా జరగాలని, ఏ ఒక్క ప్రతిభావంతుడినీ విస్మరించే పరిస్థితి ఉండకూడదని నిర్ణయించారు. డాక్టర్ మాండవియా మాట్లాడుతూ, క్రీడాకారులు దేశానికి అమూల్యమైన ఆస్తి అని, ప్రతి సమోదిత క్రీడాకారుని సమగ్రంగా పర్యవేక్షించి, సమర్థులుగా తీర్చిదిద్దడానికి జాతీయ క్రీడా సమాచార వ్యవస్థ (నేషనల్ స్పోర్ట్స్ రిపోజిటరీ సిస్టం) ను మరింత ఆధునీకరిస్తున్నామని తెలిపారు.

2036 ఒలింపిక్స్‌లో భారత్ టాప్ 10లో స్థానం సాధించాలంటే ప్రతిభను గుర్తించడం, వారిని సిద్ధం చేయడం ముందునుంచే ప్రారంభమవాల్సిన అవసరం ఉందని చర్చలో ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు, జాతీయ పాఠశాల క్రీడల నిర్వహణను కొత్త రీతిలో రూపకల్పన చేయాలన్న ప్రతిపాదనను భాగస్వాములు జిల్లా స్థాయిలోనే పోటీ అనుభవాన్ని అందిస్తూ, క్రీడాకారుల ఎదుగుదలకు స్పష్టమైన దిశను చూపించే ఒక వ్యవస్థాబద్ధమైన వేదికగా దీన్ని తీర్చిదిద్దేలా చర్చలు జరిగాయి.

భారతదేశంలో 15 లక్షల పాఠశాలలు, ఎనిమిది కోట్ల మంది విద్యార్థులు ఉన్న నేపథ్యంలో అవకాశాలు అపారమని భాగస్వాములు భావించారు. రాష్ట్రాలు ఈ అవకాశాలను సమర్థంగా ఉపయోగించుకోవడానికి జాతీయ క్రీడా సమాచార వ్యవస్థ (ఎన్ఎస్ఆర్ఎస్), ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కె ఐ ఆర్ టి ఐ) కార్యక్రమం సహా యాన్ని పొందవచ్చని సూచించారు.

ఈ చింతనా శిబిరంలోని ప్రధాన అంశాల్లో కోచింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం, మాజీ క్రీడాకారులు మళ్లీ క్రీడారంగానికి ఎలా తోడ్పడగలరో అన్వేషించాలని భావించారు. అత్యుత్తమ కోచ్‌లను వ్యవస్థలోకి తీసుకురావడానికి సరైన ప్రామాణీకరణ విధానం, అర్హతా నిబంధనలు ఉండాలనే అంశంపై చర్చ జరిగింది. అలాగే, కోచ్‌ల సంక్షేమం, వారి సమగ్ర నైపుణ్యాభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు.

క్రీడాకారులే అన్ని అభివృద్ధి కార్యక్రమాల కేంద్ర బిందువుగా ఉండాలని చర్చలో అభిప్రాయపడ్డారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులో ఉంచిందని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని డాక్టర్ మాండవియా రాష్ట్రాలను కోరారు. ఖేలో ఇండియా స్టేట్ ట్రైనింగ్ సెంటర్లను ఉపయోగించుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని డాక్టర్ మాండవీయ కోరారు.

బలమైన క్రీడా వ్యవస్థను నిర్మించడంలో రాష్ట్రాలు... కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఇచ్చిన పిలుపును కేంద్ర సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే పునరుద్ఘాటించారు. 'మా లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి- ఒలింపిక్స్ లో రాణించాలంటే కలిసికట్టుగా పనిచేయాలి' అని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రాలు తమ క్రీడా యంత్రాంగాలను పెంపొందించుకోవడానికి పరస్పరం

మహిళలకు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన

–ప్రగతిశీల మహిళా సంఘం (విముక్తి) నాయకురాలు ఎన్ ప్రమీల పిలుపు

హుజూర్నగర్ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని,మార్చి నెల 8 ఓ తారీకు అంటేనే మనకు గుర్తుకు వచ్చేది.. అంతర్జాతీయ మహిళా దినోత్సవమనీ హుజూర్నగర్ డివిజన్ ప్రగతిశీల మహిళా సంఘం (విముక్తి) నాయకురాలు ఎన్ ప్రమీల అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కితవారిగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన కొరకు పిలుపును ఇవ్వడం జరిగింది అయితే మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ఎన్నో సమస్యలు, హత్యలు మానభంగాలు అదృశ్యం ఇలా ఎన్నో రకాలుగా మహిళలు పురుషాధిక్య ఆధిపత్యంలో నలిగిపోతున్నారు. భారతదేశంలో మనీ పూర్, సతీష్ గడ్, ఒరిస్సా రాష్ట్రాలలో ప్రధానంగా మహిళలు పోరాటాలు చేస్తా ఉన్నారు. మధ్య భారత దేశంలో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా ల ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో గత సంవత్సర కాలంగా 200 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను చిన్న పిల్లలను పొట్టన పెట్టుకుంది మావోయిస్టుల పేరుతో ఎన్కౌంటర్లో హతమారుస్తుంది గిరిజనుల పాదాల కింద ఉన్న అడవి భూములు అపారమైనటువంటి సంపదలో కార్పొరేట్ శక్తుల దోపిడికి గురికాకుండా ప్రాణాలను ఫణముగా పెట్టి కాపాడుకుంటున్న ఆదివాసి గిరిజన మహిళలను ప్రజలను మావోయిస్టులుగా ముద్ర వేసి హతమారుస్తూ ఉన్నారు. ఈ అంతిమ యుద్ధాన్ని ఆపాలని ప్రగతిశీల మహిళా సంఘం విముక్తి విజ్ఞప్తి చేస్తూ ఉంది. ఇంకొక వైపు దేశంలో మహిళల ఆచారాలు ఆటపాటలు చదువు ఉద్యోగాల విషయాలలో చులకన చేయబడుతున్నారు ఈ సామ్రాజ్యవాద విష సంస్కృతిలో భాగంగా మార్కెట్లో సరుకు లాగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదేవిధంగా స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ, మనువాద, పితృస్వామ్యంపై సంగటితముగా ఉద్యమించాలి అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల మూలముగా పురుషులతోపాటు స్త్రీలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో వెనుకబడి కనీన జీవన ..ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడాలి. శ్రామిక మహిళలు వర్గ పోరాటాలలో భాగస్వామ్యం కావాలి అని ఈ సందర్భంగా ఎన్ ప్రమీల పిలుపునొచ్చారు.

పార్లమెంట్‌ను విశ్వాసంలోకి తీసుకోండి: జైరామ్ రమేష్

న్యూఢిల్లీ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత్ తన టారిఫ్‌ల తగ్గింపునకు అంగీకరించిందన్న యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనపై పార్లమెంట్‌ను విశ్వాసం లోకి తీసుకోవలసిందిగా ప్రధాని నరేంద్ర మోడీకి కాంగ్రెస్ శనివారం విజ్ఞప్తి చేసింది. భారతీయ రైతులు, ఉత్పత్తిదారుల ప్రయోజనాలపై రాజీ పడుతున్నారా అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరామ్ రమేష్ ప్రశ్నించారు. 'వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికన్లతో వాణిజ్య చర్చలకు వాషింగ్టన్ డిసిలో ఉన్నారు. ఈ లోగా అధ్యక్షుడు ట్రంప్ ఈ మాట అన్నారు' అని రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.వాణిజ్య టారిఫ్‌లపై యుఎస్ అధ్యక్షుడు మాట్లాడుతున్న వీడియోను రమేష్ ఆ పోస్ట్‌కు జత చేశారు. భారత్ తన టారిఫ్‌ల కోతకు ఒప్పుకున్నదని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. భారత్ అమెరికాపై భారీగా టారిఫ్‌లు వేస్తుండడంతో అక్కడ తమ ఉత్పత్తుల అమ్మకం కష్టసాధ్యం అవుతోందన్న తన వాదనను ట్రంప్ పునరుద్ఘాటించారు. 'మోడీ ప్రభుత్వం దేనికి అంగీకరించింది భారతీయ రైతులు, ఉత్పత్తిదారుల ప్రయోజనాలపై రాజీ పడుతున్నారా. పార్లమెంట్ ఈ నెల 10న తిరిగి మొదలైనప్పుడు ప్రధాని ఆ విషయమై పార్లమెంట్‌లో ప్రకటన చేయాలి' అని రమేష్ అన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలు సాదిద్దాం : తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మార్చి 10 : సమాజంలోని అన్ని వర్గాల మహిళలు విద్యనభ్యసించాలనే తలంపుతో పాఠశాలను ఏర్పాటు చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే ఆశయాలు సాదిద్దామని బీఆర్ఎస్ తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సావిత్రిబాయి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలె త్యాగాలను భవిష్యత్ తరాలకు అందచేయాల్సిన బాధ్యత మనందరి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు నరేశ్‌నాయక్, మాన్సింగ్ నాయక్, యాకూనాయక్, గోపగాని శ్రీనివాస్, గోపగాని రమేశ్, మల్లేశ్, సాయి కిరణ్, వెంకటేశ్, నాగమల్లు, గోపగాని వెంకన్న, కదారి దాసు పాల్గొన్నారు.

భవన్స్ న్యూ సైన్స్, కాలేజీలో ఘనంగా "వాణిజ్య దీపిక"

హైదరాబాద్ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతీయ విద్యాభవన్ , భవన్స్ న్యూ సైన్స్, కాలేజీలో మార్చి 5 మరియు 7 తేదీలలో రెండు రోజుల పాటు "వాణిజ్య దీపిక" (కామర్స్ మీట్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ చైర్మన్ డా. ఎస్. జైకిషన్ , డా. వై. అశోక్ (సలహాదారు), ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణ రావు విద్యార్థులను ప్రోత్సహించి, క్రియేటివ్ ప్రాజెక్టులు ప్రదర్శించేందుకు ప్రోత్సహించారు. విద్యార్థులు రూపొందించిన "రోబో", "కృత్రిమ మేధస్సు (ంఎ) వ్యాపారంలో వినియోగం", "కామర్స్ లో ంఎ" వంటి నమూనాలు, అలాగే వివిధ పోస్టర్లు చాలా ప్రశంసలు అందుకున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ (ప్రిన్సిపాల్, కామర్స్ ఉ బిజినెస్ మేనేజ్‌మెంట్, హ.జ) హాజరై, విద్యార్థులకు విలువైన మార్గదర్శనం అందించారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, హ.జ) హాజరై, విద్యార్థుల క్రియేటివిటీకి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ డా. ఎస్. జైకిషన్ మాట్లాడుతూ 1956లో న్యూస్ సైన్స్ కాలేజ్ సి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో విద్యా సౌకర్యాలు లేని సమయంలో వెనుకబడిన తరగతుల వారికి విద్య అందుబాటులో ఉంచడానికి ఈ కాలేజీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలు కనుగొనంగా ఆయన ఆదేశం మేరకు సుదర్శన్ హైదరాబాద్ వచ్చి ఈ కాలేజీ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కాలేజీ స్టార్ట్ అయినప్పటి నుండి ఇందులో ఇందులో చదువుకున్న వారు ఆణిముత్యాలుగా తయారై దేశానికి ఈ తోతిక సేవలను అందిస్తున్నారు ముఖ్యంగా ప్రధానమంత్రి హెల్త్ ట్రస్ట్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు లక్ష్మణ్,ఐ ఏ ఎస్ అధికారులు కెవి రమణ చారి, , రేవంత్ పీటర్,శాంతి స్వరూప్ , ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ,ఆర్ బి ఐ లో కూడా పలువురు ఉన్నత పదవులను చేపట్టి దేశానికి రాష్ట్రానికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పివి కృష్ణారావు మాట్లాడుతూ మేనేజ్మెంట్ సహకారంతో ఈ వ్యవస్థ ఇప్పటివరకు నిర్వహిస్తూ వస్తున్న నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ వాణిజ్య దీపిక కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి అవకాశం పొందారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆశిస్తున్నాము! ఈ కార్యక్రమాన్ని భవన్ న్యూ సైన్స్ కళాశాల (వాణిజ్య విభాగం), శ్రీమతి కె. అర్చన మరియు శ్రీమతి మాధవి సమన్వయం చేశారు. ప్రభుత్వం ఈ కళాశాలకు మరింత ప్రోత్సాహం అందిస్తే రానున్న కాలంలో దేశానికి మరింత మంది ఆణిముత్యాలను అందించే అవకాశం ఉందన్నారు. వాణిజ్య రంగంలో కొత్తూరువ మేధస్సును విద్యార్థులకు అందించే ఉద్దేశంతో కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విజయవంతమైంది.

చేపల కోసం రెండు సంఘాల మధ్య గొడవ

వేములవాడ రూరల్ మార్చి 10 : మధ్య మానేరు జలాశయంలో నీటి నిల్వలు తగ్గిపోతున్న క్రమంలో చేపలు పట్టుకునేందుకు మత్స్యకారుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ శివారులోని బ్యాక్ వాటర్ లో గల చేపలను పట్టుకునేందుకు వేములవాడ పట్టణవ ముదిరాజ్ కులస్తులు వెళ్లగా, ఇది మా పరిధిలోకే వస్తుంది అంటూ సంకపల్లి గ్రామానికి చెందిన కులస్తులు ఆందోళన దిగారు. అయితే రెడ్డిపురం క్వారీ సమీపంలో గత మూడు సంవత్సరాలుగా తామే పట్టుకుంటున్నామని ముదిరాజ్ కుల సంఘ పెద్ద పండు తెలిపారు.

ఇప్పటికే దీనిపై మాకు పూరి స్థాయి హక్కులు కల్పిస్తూ రక్షణ కల్పించాలని పోలీసులను కూడా ఆశ్రయించామని వారు తెలిపారు. అయితే సంకేపల్లి భూములన్నీ ఇప్పటికే మధ్య మానేరులో కోల్పోయామని ఉన్న కాస్త ఉపాధి దీనితోనే ఎల్లోదిస్తున్నామని, మా భూముల్లో మీరెలా పడతారు అంటూ వేములవాడ వాసులను అడ్డుకోవడంతో గొడవ తీవ్రస్థాయికి చేరింది

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

– ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక

చౌటుప్పల్ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకూరల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అభినందన ఆరోగ్యపైన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైన దేశ సుసంపన్నత ఆధారపడి ఉంది. కావున మహిళలు తమ ఆరోగ్యముయెడల శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసి అభినందన సన్మానము నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ మురళి గౌడ్ అధ్యక్షత వహించారు కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు బడుగు శ్రీరాములు చౌటుప్పల మండల ప్రజా పరిషత్ పూర్వ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్ చట్టం జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పాల్గొన్నారు

భారత్ విభూషణ్ అవార్డు అందుకున్న నకిరికంటి వెంకట్

– వెంకట్ కి దక్కిన అరుదైన గౌరవం

ఖమ్మం, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఏర్పాటుచేసిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత 2025లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వి.ఆర్ శ్రీనివాసరాజు, జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి సుధాకర్, జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, యాంకర్ కాచే కృష్ణవేణి, న్యూమరాల జిస్ట్ దైవాజ్ఞ శర్మ, చైర్మన్ ఉమెన్స్ కో–ఆపరేటివ్ బందారు శోభారాణి, వల్లూరి ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు నకిరికంటి వెంకట్ కి శాలువతో ఘనంగా సత్కరించి,సన్మానించి భారత్ విభూషణ్ అవార్డుని అందజేశారు.

టీమిండియాపై బీసీసీఐ ప్రశంసలు.. జడేజాకు బెస్ట్ ఫీల్డర్ అవార్డు

దుబాయ్ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025ని గెలుచుకున్న టీమిండియా జట్టుపై బీసీసీఐ ప్రశంసలు కురిపించింది. భారత క్రికెట్ జట్టు తన ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని, ఆ హోదాలోనే విజేతగా నిలిచిందని, వన్డేలు.. టీ20ల్లో ఇండియా టాప్ ర్యాంక్ జట్టుగా కొనసాగుతున్నట్లు బీసీసీఐ ఇవాళ తన ప్రకటనలో పేర్కొన్నది. రోహిత్ సేన అత్యద్భుత ప్రదర్శన ఇచ్చిందని, అన్ని సవాళ్లను ఎదుర్కొన్నదని, నిర్భయంగా.. క్రమశిక్షణతో టోర్నీలో విజేతగా నిలిచినట్లు బీసీసీఐ వెల్లడించింది. ప్రపంచ టోర్నీల్లో విజయకాంక్షతో భారత్ దూసుకెళ్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.ఆదివారం జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై ఇండియా తన సత్తా చాటినట్లు బీసీసీఐ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసిన ప్రకటనలో తెలిపింది. చరిత్రాత్మక విజయంలో కెప్టెన్ రోహిత్ శర్మ పాత్రను బీసీసీఐ విశేషంగా కొనియాడింది. రోహిత్‌లోని అసాధారణ నాయకత్వ లక్షణాలు.. జట్టును గెలుపుబాటలో నిలపడంలో సక్సెస్ అయ్యిందని ప్రకటనలో తెలిపారు. రోహిత్ నేతృత్వంలో ఇండియా రెండోసారి ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్నదని బీసీసీఐ తెలిపింది. 2024 టీ20 వరల్డ్‌కప్‌తో పాటు 2025 చాంపియన్స్ ట్రోఫీ విజయంతో.. రోహిత్ ఓ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ అయ్యారని పేర్కొన్నది.ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పాత్రను కూడా బీసీసీఐ మెచ్చుకున్నది. గంభీర్ సాహసోపేత విధానం, వ్యూహాలు.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నది. భారత క్రికెట్‌లో ఈ విజయం ఓ మైలురాయి అని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. వత్తిడిలో జట్టు ఆడిన తీరు అద్భుతమని బీసీసీఐ గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. ఐసీసీ టైటిల్‌ను గెలవడం ఎప్పటికీ ప్రత్యేకమే అని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. అత్యద్భుత నైపుణ్యాన్ని, ఐక్యతను జట్టు చాటిందని బీసీసీఐ ట్రెజరర్ ప్రభతేజ్ సింగ్ భాటియా తెలిపారు.

గుజరాత్‌లోని నవ్‌సరిలో లఖ్‌పతి దీదీని కలిసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మార్చి 10:మహిళా దినోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు గుజరాత్‌లోని నవ్‌సరిలో లఖ్‌పతి దీదీలతో హృదయపూర్వక సంభాషణలో పాల్గొన్నారు, మహిళా సాధికారత యొక్క ప్రాముఖ్యతను మరియు సమాజానికి వారి సహకారాన్ని హైలైట్ చేశారు.

ప్రపంచం నేడు మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పటికీ, మన సంప్రదాయాలు మరియు సంస్కృతిలో, అది తల్లి 'మాతృ దేవో భవ' వట్ల గౌరవంతో ప్రారంభమవుతుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. మనకు, సంవత్సరంలో ప్రతి రోజు 'మాతృ దేవో భవ' అని ఆయన అన్నారు.

లఖ్‌పతి దీదీలలో ఒకరు శివానీ మహిళా మండల్‌తో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని పంచుకున్నారు, అక్కడ వారు సౌరాష్ట్ర సాంస్కృతిక కళ అయిన పూసల పనిలో పాల్గొంటారు. వారు 400 మందికి పైగా సోదరీమణులకు పూసల పనిలో శిక్షణ ఇచ్చారని, ఇతర సోదరీమణులు మార్కెటింగ్ మరియు అకౌంటింగ్ పనులను నిర్వహిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మార్కెటింగ్ బృందం రాష్ట్రం వెలుపల ప్రయాణిస్తుందా అని ప్రధానమంత్రి అడిగారు, వారు భారతదేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాలకు వెళ్లారని ఆమె ధృవీకరించారు. 40,000 రూపాయలకు పైగా సంపాదించే మరో లఖ్పతి దీదీ పారుల్ బెహెన్ విజయాన్ని ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు మరియు లఖ్పతి దీదీల విజయాన్ని కూడా ఆయన గుర్తించారు. మూడు కోట్ల లఖ్పతి దీదీలను సృష్టించాలనే తన కలను శ్రీ మోదీ వ్యక్తం చేశారు మరియు వారు ఐదు కోట్లకు చేరుకోగలరని నమ్మారు.

మరో లఖ్పతి దీదీ, మిశ్రీ (చక్కెర మిఠాయి) నుండి సిరప్ ఉత్పత్తి చేసే తన ప్రయాణాన్ని 65 మంది మహిళలతో పంచుకున్నారు, దీని ద్వారా వారు సంవత్సరానికి రూ. 25 నుండి 30 లక్షల టర్నోవర్ సాధించారు. ప్రభుత్వం అందించిన వేదిక ద్వారా వారు నిస్సహాయ మహిళలకు మద్దతు ఇవ్వడానికి మరియు వారి పిల్లలకు విద్యను అందించడానికి వీలు కల్పించిందని ఆమె పేర్కొన్నారు. వారి ప్రయత్నాల గురించి ఆమె మరింత తెలియజేశారు మరియు వారు తమ మార్కెటింగ్ కార్యకలాపాల కోసం వాహనాలను కూడా కొనుగోలు చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి అనే లఘుపతి లేకుండా చాలా మంది లఖ్పతి దీదీల స్టాళ్లను తాను సందర్శించానని, ఇది తనకు సాధారణమేనని శ్రీ మోదీ అన్నారు.

తన అనుభవాన్ని పంచుకుంటూ, కష్టపడి పనిచేయడం ద్వారా కొన్ని సంవత్సరాలలో తాను కోటీశ్వరురాలిని అవుతానని మరో లఖ్పతి దీదీ హామీ ఇచ్చారు. విజయానికి మార్గాన్ని చూపించినందుకు ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తన అనుభవాన్ని పంచుకున్న డ్రోన్ దీదీ తాను దాదాపు రూ. 2 లక్షలు సంపాదిస్తున్నానని చెప్పారు. సైకిల్ తొక్కడం తెలియని కానీ డ్రోన్ పైలట్ అయిన ఒక మహిళ గురించి ప్రధానమంత్రి ఒక అనుభవంతో స్పందించారు. మహారాష్ట్రలోని పూణేలో శిక్షణ పొందిన ఆ మహిళ, తన బంధువులు మరియు స్నేహితులు తనను 'పైలట్' అని పిలుస్తారని చెప్పారు. తనకు డ్రోన్ దీదీగా, ఈరోజు లక్షపతి దీదీగా అవకాశం ఇచ్చినందుకు ఆమె ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ దీదీలు ఇప్పుడు ప్రతి గ్రామానికి ఒక గుర్తింపుగా మారారని శ్రీ మోదీ అన్నారు.

సామాజిక న్యాయం కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్..

– ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కులఘనన చేసినా.. ఎస్సీ వర్గీకరణ చేసినా. పార్టీ, ప్రభుత్వ, చట్ట సభల్లో బీసీ, ఎస్సి, ఎస్టీ లకు పదవులు ఇచ్చినా అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

గాంధీ భాకవం లో మేడియా తో మాట్లాడుతూ మొదట వచ్చిన ఎమ్మెల్సీలలో బిసి లకు రెండు ఒక మైనార్టీకి ఇచ్చామని తర్వాత 2 రాజ్యసభ సీట్లు వస్తే ఒక సీటు యువ బిసి నేత అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీలు అవకాశాలు వస్తే ఒక సీటు పొత్తు ధర్మంలో సీపీఐ కి ఇచ్చాము.

వారు కూడా అక్కడ బిసి అభ్యర్థి కి ఇవ్వడం హర్షించదగ్గ విషయంమన్నారు. కాంగ్రెస్ పార్టి నుంచి 3 వస్తే ఒక ఎస్టీ, ఒక ఎస్సీ, ఒక బిసి మహిళకు ఇచ్చాము..ముఖ్యమంత్రి రెడ్డి కి అవకాశం వస్తే పీసీసీ గా నాకు ఒక బిసి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చారు. ఏ అవకాశం వచ్చినా బిసి లకు ఎస్సి, ఎస్టీ లకు ప్రముఖ స్థానం ఇస్తూ కాంగ్రెస్ మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. .అందుకే దేశంలో ఎక్కడా లేని విదంగా కుల ఘనన చేసి 56 శాతం బీసీ లు ఉన్నారని తేల్చి చెప్పాము. అసెంబ్లీ లో బిల్లు పెట్టి తీర్మానం చేసి దేశ వ్యాప్తంగా బిసి కులఘనన అయ్యేలా పోరాటం చేస్తాం..సామాజిక న్యాయానికి తెలంగాణ ప్రభుత్వం రోల్ మాడల్ గా ఉంటుంది..కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఉంటుందన్నారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ,బీఆర్ఎస్ కుట్ర

– కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

ఖమ్మం, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ లు కుట్రలు పన్నుతున్నాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కొనిజర్ల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిరానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదమన్నారు. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. భవిష్యత్లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీచేసి బీజేపీ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగడాల పార్టీగా మారిందని విమర్శించారు.

లోక్ సభ స్పీకర్ 'పర్వత్ శిరోమణి భగత్ సింగ్ కోశ్యారి' పుస్తకం విడుదల

న్యూఢిల్లీ, మార్చి 10:లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ఈరోజు ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి; మహారాష్ట్ర మరియు గోవా మాజీ గవర్నర్ మరియు మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ భగత్ సింగ్ కోశ్యారిని ఆదర్శంగా తీసుకొని సాధారణ సరళమైన జీవితాన్ని గడుపుతున్న అసాధారణ వ్యక్తి అని ప్రశంసించారు. శ్రీ కోశ్యారి పోరాటాలు, జీవితం మరియు దేశానికి మరియు సమాజానికి చేసిన కృషి ప్రస్తుత తరానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా ప్రేరణనిస్తాయని శ్రీ బిర్లా అన్నారు.

ఈరోజు ఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ (ఎఉబెఅం)లో శ్రీ మదన్ మోహన్ సతి రాసిన "పర్వత్ శిరోమణి భగత్ సింగ్ కోశ్యారి" పుస్తకాన్ని విడుదల చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీ భగత్ సింగ్ కోశ్యారి; ఢిల్లీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ మోహన్ సింగ్ బిష్ట్; ఎఉబెఅం సభ్య కార్యదర్శి డాక్టర్ సచ్చిదానంద జోషి; కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస వరాఖేడి మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ కోశ్యారి విశిష్ట జీవితాన్ని గుర్తుచేసుకుంటూ, శ్రీ బిర్లా మాట్లాడుతూ, విద్యార్థిగా, రాజనీతిజ్ఞుడిగా, రచయితగా మరియు జర్నలిస్టుగా, శ్రీ కోశ్యారి తన జీవితాంతం దేశ సేవకు అంకితం చేశారని, పేదలు మరియు అణగారిన వర్గాల జీవితాలను ఉద్ధరించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. తన జీవితాంతం, శ్రీ కోశ్యారి దేశాన్ని అన్నింటికంటే ఎక్కువగా ఉంచారని, ఆ సూత్రం అచంచలంగా ఉందని ఆయన హైలైట్ చేశారు. శ్రీ కోశ్యారితో పార్లమెంటులో తన సమయాన్ని గుర్తుచేసుకుంటూ, పార్లమెంటేరియన్ మరియు పార్లమెంటరీ కమిటీ చైర్‌పర్సన్‌గా, శ్రీ కోశ్యారి అత్యున్నత నిబద్ధతతో సంస్థకు సేవ చేయడంలో అసమానమైన అంకితభావాన్ని ప్రదర్శించారని స్పీకర్ ప్రేమగా గుర్తు చేసుకున్నారు. కొండల అభివృద్ధి, అడవుల సంరక్షణ మరియు సహజ వనరులను కాపాడటం పట్ల శ్రీ కోశ్యారి కలిగి ఉన్న లోతైన దృఢ నిశ్చయాన్ని కూడా శ్రీ బిర్లా ప్రస్తావించారు.

ముఖ్యమంత్రిగా లేదా గవర్నంగా లేదా పార్లమెంటేరియన్‌గా పనిచేసినా, శ్రీ కోశ్యారి అహంకారాన్ని లేదా అధికారం పట్ల మక్కువను ప్రదర్శించలేదని శ్రీ బిర్లా తన వ్యాఖ్యలలో అంగీకరించారు. పదవిలో ఉన్నా లేకపోయినా, ఎల్లప్పుడూ సూత్రాలు మరియు నియమాలకు కట్టుబడి, ఆయన స్థిరంగా ఉన్నారు. భగత్ సింగ్ కోష్యారి సేవ, అంకితభావం, సమగ్రత మరియు ఆధ్యాత్మికతకు ప్రతిరూపం అని స్పీకర్ అన్నారు, శ్రీ కోష్యారితో ప్రతి సంభాషణ దేశానికి సేవ చేయడం కొనసాగించడానికి తనకు కొత్త శక్తినిచ్చిందని అన్నారు.

ఆందోళన వద్దు న్యాయం చేస్తాం -ఆశావాహులకు నారా లోకేష్ భరోసా..

అమరావతి, మార్చి 10:బలహీనవర్గాలకు ఎమ్మెల్సీలుగా ప్రాధాన్యం కల్పించి తెలుగుదేశం పార్టీ వారి పట్ల ఉన్న చిత్తశుద్ధిని మరోమారు చాటుకుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇవాళ విలేకరులతో చిట్ చాట్ చేశారు. శాసనమండలిలో గొంతెత్తే యువ మహిళలను ప్రోత్సహించేందుకు గ్రీష్మకు అవకాశం కల్పించామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ పట్ల బీదా రవిచంద్ర, బీటీ నాయుడులు చూపిన విధేయత అందరికీ తెలిసిందేనన్నారు. దశల వారీగా కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. బీద రవిచంద్రకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. లోకేష్‌ను మర్యాద పూర్వకంగా బీద రవిచంద్ర కలిశారు. ప్రజాసమస్యలను శాసన మండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని లోకేష్ కోరారు.

ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తున్నాం..

కాగా, ఉపాధ్యాయుల సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరించామని వెల్లడించారు. అంగన్?వాడీలకు సంబంధించిన నాలుగు సమస్యలు పరిష్కరించామని అన్నారు. ఈ నెల 19వ తేదీన మల్లవల్లిలో జరిగే అశోక్ లైల్యాండ్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొంటున్నానని తెలిపారు. ఏపీకి పెట్టుబడులు ఓ క్రమపద్ధతిలో ఒక్కొక్కటిగా తెస్తున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టినవాళ్లకు ఇవ్వాల్సిన రాయితీల్లో 50శాతం వాటా అడిగారని కొందరు పారిశ్రామికవేత్తలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. ఏపీలో ఇక అలాంటి పరిస్థితులు ఉండబోవని, వారికి హామీ ఇచ్చి ఒప్పిస్తున్నామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను జగన్ ప్రభుత్వం రూ.4500కోట్లు పెట్టి దిగిపోయిందని ఆరోపించారు. చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా రూ.1000 కోట్లను తమ ప్రభుత్వం ఆదా చేసిందని తెలిపారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లోనూ నాణ్యత పెంచామని మంత్రి స్పష్టం చేశారు.

UN శాంతి పరిరక్షణలో భారతదేశం యొక్క వారసత్వం: నాయకత్వం, నిబద్ధత మరియు త్యాగం

న్యూఢిల్లీ, మార్చి 10:"మా విదేశాంగ విధానం యొక్క గుండెలో శాంతి పరిరక్షణకు నిబద్ధత ఉంది - సంభాషణ, దౌత్యం మరియు సహకారంలో పాతుకుపోయింది. "వసుధైవ కుటుంబకం" తత్వశాస్త్రం, ప్రపంచం ఒకే కుటుంబం అనే నమ్మకం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన భారతదేశం UN శాంతి పరిరక్షణకు అర్థవంతంగా దోహదపడుతూనే ఉంటుంది."

అంతర్జాతీయ శాంతి మరియు భద్రతను కాపాడుకోవడం ప్రాథమిక లక్ష్యంతో 1945లో ఐక్యరాజ్యసమితి (UN) స్థాపించబడింది. దాని ప్రారంభం నుండి, సంఘర్షణ నుండి శాంతికి సవాలుతో కూడిన మార్గాన్ని నావిగేట్ చేయడంలో దేశాలు సహాయపడటానికి UN శాంతి పరిరక్షణ ఒక విలువైన సాధనంగా మారింది. భారతదేశం ప్రపంచ శాంతి మరియు భద్రతకు కీలక సహకారిగా ఉంది, 2,90,000 కంటే ఎక్కువ శాంతి పరిరక్షకులు 50 కంటే ఎక్కువ జబె మిషన్లలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం, 5,000 మందికి పైగా భారతీయ శాంతి పరిరక్షకులు 9 క్రియాశీల మిషన్లలో మోహరించబడి, అంతర్జాతీయ శాంతిని ప్రోత్సహించడానికి సవాలుతో కూడిన పరిస్థితులలో పనిచేస్తున్నారు.

బ్లూ హెల్మెట్స్ అని పిలువబడే UN శాంతి పరిరక్షకులు, ఐక్యరాజ్యసమితి జెండా యొక్క లేత నీలం నుండి వారి పేరును పొందారు. 1947లో, నీలం శాంతిని సూచిస్తుంది, అయితే ఎరుపు తరచుగా యుద్ధానికి సంబంధించినది కాబట్టి UN ఈ రంగును నిర్ణయించింది. ఈ లేత నీలం రంగు అప్పటి నుండి UN యొక్క చిహ్నంగా మారింది.

2023లో, భారతదేశం ఐక్యరాజ్యసమితి యొక్క అత్యున్నత శాంతి పరిరక్షక గౌరవం, డాగ్ హమ్మర్స్కజోల్డ్ పతకాన్ని అందుకుంది, దీనిని మరణానంతరం భారత శాంతి పరిరక్షకులు శిశుపాల్ సింగ్ మరియు సన్వాలా రామ్ విష్నోయ్ మరియు పౌర ఐక్యరాజ్యసమితి ఉద్యోగి షాబెర్ తాహెర్ అలీకి డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో చేసిన త్యాగాలకు ప్రదానం చేశారు.

2025 ఫిబ్రవరి 24-25 వరకు, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కేంద్రం న్యూఢిల్లీలోని మానెక్‌షా సెంటర్‌లో 'గ్లోబల్ సౌత్ నుండి మహిళా శాంతి పరిరక్షకులపై సమావేశం' నిర్వహించింది. ఈ రెండు రోజుల కార్యక్రమం 35 దేశాల నుండి మహిళా శాంతి పరిరక్షకులను ఒకచోట చేర్చి శాంతి పరిరక్షక కార్యకలాపాలలో మహిళల అభివృద్ధి చెందుతున్న పాత్ర మరియు వారి భాగస్వామ్యాన్ని పెంచే వ్యూహాలను చర్చించింది. ఈ సమావేశం భారతదేశం లింగ సమానత్వం పట్ల నిబద్ధతను మరియు సమ్మిళిత మరియు ప్రభావవంతమైన శాంతి పరిరక్షక కార్యకలాపాలను ప్రోత్సహించడంలో దాని నాయకత్వాన్ని నొక్కి చెప్పింది.

భారతదేశం-కిర్గిజ్స్తాన్ సంయుక్త ప్రత్యేక దళాల వ్యాయామం ఖంజార్-XII కోసం భారత సైనిక దళం బయలుదేరుతుంది

న్యూఢిల్లీ, మార్చి 10:భారతదేశం-కిర్గిజ్స్తాన్ ఉమ్మడి ప్రత్యేక దళాల వ్యాయామం ఖంజార్-చీఎఎ యొక్క 12వ ఎడిషన్ మార్చి 10 నుండి మార్చి 23, 2025 వరకు కిర్గిజ్స్తాన్‌లో జరగనుంది. 2011లో ప్రారంభమైనప్పటి నుండి, ఎక్స్ ఖంజార్ చీఎఎ వార్షిక శిక్షణా కార్యక్రమంగా పరిణామం చెందింది. భారతదేశం మరియు కిర్గిజ్స్తాన్ మధ్య ప్రత్యామ్నాయ వేదికలు అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక సంబంధం యొక్క ప్రత్యేక కోణాన్ని ప్రతిబింబిస్తాయి. అదే వ్యాయామం యొక్క చివరి ఎడిషన్ భారతదేశంలో జనవరి 2024లో నిర్వహించబడింది.

భారతీయ దళాన్ని పారాచూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్) నుండి దళాలు ప్రాతినిధ్యం వహిస్తాయి మరియు కిర్గిజ్స్తాన్ దళాన్ని కిర్గిజ్ స్కార్పియన్ బ్రిగేడ్ ప్రాతినిధ్యం వహిస్తుంది.

పట్టణ మరియు పర్వతాల ఎత్తైన భూభాగ దృశ్యాలలో ఉగ్రవాద నిరోధక మరియు ప్రత్యేక దళాల కార్యకలాపాలలో అనుభవాలు మరియు ఉత్తమ పద్ధతులను మార్పిడి చేసుకోవడం ఈ వ్యాయామం యొక్క లక్ష్యం. ఈ వ్యాయామం స్నిపింగ్, సంక్లిష్ట భవన జోక్యం మరియు పర్వత క్రాఫ్ట్‌లలో అధునాతన ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై కూడా దృష్టి పెడుతుంది.

కఠినమైన శిక్షణతో పాటు, ఈ వ్యాయామంలో కిర్గిజ్ పండుగ నౌరూజ్ వేడుకతో సహా ఉత్సాహభరితమైన సాంస్కృతిక మార్పిడి ఉంటుంది. ఈ పరస్పర చర్య రెండు దేశాల మధ్య స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

అంతర్జాతీయ ఉగ్రవాదం మరియు ఉగ్రవాదం యొక్క సాధారణ ఆందోళనలను పరిష్కరించుకుంటూ రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఈ వ్యాయామం రెండు వైపులా అవకాశాన్ని అందిస్తుంది. ఈ ప్రాంతంలో శాంతి స్థిరత్వం మరియు భద్రతను పెంపొందించడానికి భారతదేశం మరియు కిర్గిజ్స్తాన్ నిబద్ధతను ఈ వ్యాయామం పునరుద్ఘాటిస్తుంది.

దేశాభివృద్ధికి మూలం భారత రాజ్యాంగమే : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 10:దేశంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నింటికి మూలం భారత రాజ్యాంగమని(ఎనిటతిజీని ఇనీనిబబితిబిబీబితినీని) ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని నాగునూరు గ్రామంలో అవమానానికి గురైన డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా దుర్మార్గులు ఆ మహాత్ముడిని అగౌరవ పరిచినట్టు అయితే ఆ అవమానం మహాత్మునికి కాదు ఈ సమాజాన్ని ఆ గౌరవ పరిచినట్టుగా భావించాలన్నారు.

అలాంటి ద్రోహులు ఎవరు అయిన చట్టపరిధిలో శిక్షించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంద న్నారు. ఈ దురదృష్టకర సంఘటనపై బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నేడు యావత్ ప్రపంచ దేశాలు అన్ని కూడా భారత రాజ్యాంగాన్ని కీర్తిస్తున్నాయని గుర్తు చేశారు. అలాంటి రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. నిందితులు ఎంతటి వారైనా వెంటనే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్ర రెడ్డి, జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, ధర్మపురి ఏఎంసీ డైరెక్టర్ రవి, మాజీ ప్రజప్రతినిధులు రాజయ్య, విమల సుధాకర్, జమున రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నల్ల స్వామిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్, జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూడూరి శోభన్, నాయకులు గంగాధర్, అసాది రాజన్న, లవణ్, తిరుపతి, అప్పల స్వామి, వాసం శ్రీనివాస్, గోపన్న, బేర మహేష్, మాజీ కౌన్సిలర్స్ నక్క జీవన్, మోగిలి సింగరావు, నక్క విజయ్, నక్క రమేష్, గంగారాం, శేఖర్, చందు, రాజశేఖర్ రెడ్డి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు డుమ్మా.. అర్జీదారుల్లో ఆందోళన

నిజామాబాద్, మార్చి 10:ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్దేశించిన ప్రజావాణి అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారి పోతున్నాయి. ప్రభుత్వం ప్రతి సోమవారం తహసీల్ కార్యాలయాల్లో ప్రజావాణిని నిర్వహిస్తుంది. అయితే గత కొంతకాలంగా ఈ కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతుంది.

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ దశరథ్, మండల పరిషత్ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి తప్ప మిగతా శాఖల అధికారులు హాజరు కాలేదు. వ్యవసాయం, ఆరోగ్యం, నీటిపారుదల, విద్య , రోడ్లు , భవనాలు, పంచాయతీరాజ్ శిశు సంక్షేమం ,పశువైద్యం, విద్యుత్, ఐకేపీ, ఐసీడీఎస్ , మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులు ప్రజావాణికి గైర్హాజరయ్యారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అర్జీదారులు ఆరోపించారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు రాకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు అందజేస్తున్నట్లు అర్జీదారులు వాపోయారు. ప్రజావాణికి డుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలు లేకపోవడం వల్లనే అధికారులు ప్రజావాణిపై నిర్లక్ష్యం వహిస్తున్నారని దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయాల నుంచి నటనలోకి రానున్న జగ్గారెడ్డి

న్యూ డిల్లీ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజకీయాల నుంచి నటనలోకి రానున్నారు. 'జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్' పేరుతో సినిమా తీయనున్నట్టు సమాచారం. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా రానుంది. తెలుగు, హిందీ భాషల్లో చిత్రీకరణ చేయనున్నారు. ఓ ప్రేమ కథ సినిమాలో నటిస్తున్నానని జగ్గారెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. నిజ జీవిత పాత్రనే సినిమాలో పోషిస్తున్నానని వివరించారు. త్వరలో సినిమా వివరాలు వెల్లడిస్తానన్నారు. రాజకీయాలలో కూడా తన సేవలు ఉంటాయని చెప్పారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఓ ఆడపిల్ల పెళ్లి చేయడమే లక్ష్యంగా సినిమా కథ ఉండనున్నట్టు సమాచారం. ఉగాది వరకు కథ వినని తరువాత సినిమా పేరు ప్రకటిస్తానని, పిసిసి, ముఖ్యమంత్రి సమాచారం ఇచ్చిన తరువాతనే సినిమా చేస్తానని పేర్కొన్నారు.

హై పెర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ సెంటర్ మన పౌర-అథ్లెట్లకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు

న్యూఢిల్లీ, మార్చి 10:కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు గుజరాత్‌లో జరిగిన వివిధ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గాంధీనగర్‌లో హై-పెర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ సెంటర్‌కు శ్రీ అమిత్ షా శంకుస్థాపన చేశారు. పౌర-కేంద్రీకృత సేవలను ఆన్‌లైన్‌లో అందించడం కోసం గుజరాత్ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు కామన్ సర్వీస్ సెంటర్‌ల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరిన కార్యక్రమంలో కూడా ఆయన ప్రసంగించారు.

అంతకుముందు, గుజరాత్ బార్ కౌన్సిల్ నిర్వహించిన కొత్తగా చేరిన న్యాయవాదుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి ప్రసంగించారు. అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు 'స్వర్ణోత్సవ ముగింపు ఉత్సవం'లో కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా కూడా ప్రసంగించారు. అదనంగా, అహ్మదాబాద్‌లో సస్తు సాహిత్య ముద్రణాలయ ట్రస్ట్ పునర్ముద్రించిన పుస్తకాలను శ్రీ అమిత్ షా విడుదల చేశారు. అహ్మదాబాద్‌లో ఆచార్య భగవంత్ శ్రీ బుద్ధి సాగర్ సురీశ్వర్ మహారాజ్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర హోం మంత్రి ?150 స్మారక నాణేన్ని కూడా విడుదల చేశారు.

గాంధీనగర్‌లో హై-పెర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం మరియు గుజరాత్ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు కామన్ సర్వీస్ సెంటర్ల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసే కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ప్రసంగిస్తూ, ఈ రోజు గాంధీనగర్ పౌరులు మరియు దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక సామర్థ్యం ఉన్న అథ్లెట్ల కోసం రెండు సౌకర్యాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశంలోని ప్రతి రంగంలోనూ కొత్త అభివృద్ధి కోణాలను నెలకొల్పారని, దీని కారణంగా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందుతోందని ఆయన నొక్కి చెప్పారు.

భారతీయ విద్యార్థుల కోసం ప్రపంచ కోర్సులను ప్రవేశపెట్టడానికి 2020 కొత్త విద్యా విధానాన్ని తీసుకురావడం, లేదా స్టార్టప్‌ల పరంగా దేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా మార్చడానికి భారతదేశంలో స్టార్టప్‌లను ప్రారంభించడం, లేదా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదవ స్థానానికి తీసుకెళ్లడం లేదా భారతదేశంలో వ్యవసాయ అభివృద్ధి కోసం నూతన ఉత్సాహంతో పనిచేయడం వంటివి చేసినా, గత పదేళ్లలో శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి రంగం కొత్త మైలురాళ్లను సాధించిందని ఆయన హైలైట్ చేశారు.

బ్రాండెడ్ కంపెనీల స్టిక్కర్లు అతికించి కల్తీ ఆయిల్ విక్రయం.. మలక్‌పేటలో బట్టబయలైన ఘరానా మోసం

హైదరాబాద్, మార్చి 10:ఎక్కువ లాభాలు ఆర్జించాలన్న ఆశతో ఓ వ్యాపారి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు. బ్రాండెడ్ ఆయిల్ కంపెనీల లేబుళ్లు(స్టిక్కర్లు) అతికించి కల్తీ నూనె విక్రయిస్తున్నాడు. సోమవారం నాడు సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని మలక్‌పేట గంజ్‌లోని శ్రీ గణేశ్ బాలాజీ లక్డాతర్ ఆయిల్ దుకాణంలో కొంతకాలంగా బ్రాండెడ్ ఆయిల్ కంపెనీ లేబుళ్లు (స్టిక్కర్లు) అతికించి కల్తీ నూనెను విక్రయిస్తున్నారు.

దీనిపై విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం నాడు దుకాణంలో తనిఖీ చేశారు. ఆ సమయంలో పలువురు మహిళలు బాటిళ్లలో కల్తీ ఆయిల్‌ను నింపుతూ బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లను అతికిస్తూ కనిపించారు. కల్తీ ఆయిల్‌తో పాటు బాటిళ్లు, ప్యాకెట్లు, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ రిఫైన్డ్ ఆయిల్, ఫ్రెష్ హార్ట్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ పేరుతో ఉన్న లేబుళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు.

ఆహ్వానం
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఉదయ సాహితి - తెలంగాణ
సంయుక్త ఆధ్వర్యంలో ....
ప్రముఖ కవి మౌనశ్రీ మల్లిక్ గారి
మంటల స్నానం
కవితా సంపుటి ఆవిష్కరణ సభ
సభాధ్యక్షులు : డా॥ ముదాల అశోక్ తేజ గారు
ప్రముఖ కవి, జాతీయ ఉత్తమ పి పి గేయకవి పురస్కార గ్రహీత
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త: డా॥ ఎస్. గోపి గారు
సుప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ గారు
సంపాదకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
గౌరవ అతిథి : శ్రీ దాస్యం సేనాధిపతి గారు
ప్రముఖ సాహితీవేత్త, రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఉదయ సాహితి-తెలంగాణ
ఆత్మీయ అతిథి : శ్రీ బైస దేవదాస్ గారు
సంపాదకులు, నేటినిజం దినపత్రిక
పుస్తక పరిచయం : శ్రీమతి నెల్లుట్ల రమాదేవి గారు
ప్రముఖ కవయిత్రి
కృతి పీఠిక : శ్రీ డి. శ్రీనివాస రాజా గారు
మేనేజింగ్ డైరెక్టర్, బయోకెమ్ ఫైనెక్స్
16 మార్చి, 2025 ఆదివారం
సాయంత్రం 6 గం॥లకు
రవీంద్ర భారతి సమావేశ మందిరం, హైదరాబాద్
సాహిత్యాభిమానులందరికీ సాదర స్వాగతం!
ఆహ్వానించువారు : మూర్తి శ్రీదేవి
రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఉదయ సాహితి-తెలంగాణ

ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలి

-అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకల్లో మల్లెపల్లి ప్రబాకర్

సంగారెడ్డి మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ-విముక్తి) ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో బాగంగా సంగారెడ్డి, బైపాస్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకురాలు పి.సునిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సీపీఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మార్చి-8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం అంటేనే? ప్రపంచ శ్రామిక మహిళా ఉద్యమం చరిత్ర లోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని గుర్తుచేశారు. ఆకశంలో సగం, మానవ జాతిలో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 1910 కోపెన్ హెగెన్ లో రెండవ అంతర్జాతీయ శ్రామిక మహిళా సదస్సు జరిగిందని, అందులో ప్రతిపాదించిన మేరకు ప్రతి సంవత్సరం మార్చి-8 ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినంగా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపులో బాగంగా నేడు సంగారెడ్డిలో శ్రామిక మహిళా దినోత్సవం జరుపుకుంటున్నదకు విప్లవ జేజేలు తెలియజేశారు.ఇటీవల మధ్య భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గత సంవత్సర కాలంగా 200 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను పొట్టనపెట్టుకుందని, సుమారు 300 మందికి పైగా మావోయిస్టులను కేంద్ర సైనిక బలగాలు ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చారని ఆరోపించారు. గిరిజనుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్న ఆదివాసి గిరిజన ప్రజలను మావోయిస్టులుగా ముద్రవేసి, వారిని అడవి నుండి బలవంతంగా గెంటివేసే కుట్రలో బాగంగానే అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 400 క్యాంపులు, 10 లక్షల సైనిక బలగాలు, డ్రోన్లు, రాకెట్ రాంచర్లు, యుద్ధ విమానాలు, అదునాతనమైన యుద్ధ పరికరాలతో జరుపుతున్న మరణహోమాన్ని, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు పాల్పడి, ఆతర్వాత ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ తీవ్రంగా ఖండించారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సంఘటితంగా ఆదివాసుల జీవించే హక్కుకై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇదేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని తెలం గాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీ నర్ నకిరేకంటి చిట్టిబాబు ఆవేదన చెందారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో బాగంగా మార్కెట్లో సరుకుగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ప్రేమ పేరుతో పెట్రోల్, యాసిడ్ దాడులు, దౌర్జన్యాలు, పరువు హత్యలు పెరిగాయాని అన్నారు. స్త్రీ వ్యక్తిగత గోపత్యలను దెబ్బతీసి, బలవంతపు చావులకు గురిచేస్తున్నారని చిట్టిబాబు గుర్తుచేశారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.- (ఇఫ్టూ)) జాతీయ కన్వీనర్ షేక్ షావలి కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడి, దోపిడీ, పీడన, అణిచివేతకు ఉద్యమించాలని సూచించారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మధ్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో రాజ్యా అణిచివేతలో బాగంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని సభాధ్యక్షురాలు పి.సునీత విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా కోరారు. ఈ పై కార్యక్రమంలో సంతోష, లక్ష్మీ, లలిత తదితర పీఓడబ్ల్యూ(విముక్తి) కార్యకర్తలు ప్రసంగించారు.

సరిహద్దుల్లో స్పెషల్ ఫోకస్! గంజాయి స్మగ్లింగ్ పై ఉక్కు పాదం

-నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, మార్చి 10: మహారాష్ట్రకు ఆనుకొని ఉన్న ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో నిఘా ముమ్మరం చేసి గంజాయితోపాటు మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కుపాదం మోపుతామని ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం సిరిసిల్ల జిల్లా నుండి బదిలీపై వచ్చిన నూతన ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఆదిలాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. సరిహద్దుల్లో చెక్ పోస్టుల వద్ద నిఘా మరింత ముమ్మరం చేసి గంజాయి రవాణా కు కళ్లెం వేస్తామని, అసానీఫింక కార్యకలాపాలను నియంత్రిస్తామని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

ఆదిలాబాద్ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు దూరం చేస్తామని ఎస్పీ అన్నారు. రౌడీ షీటర్ల ఆగడాలు సహించేది లేదని స్పష్టం చేశారు. నూతన ఆలోచనలు, పోలీసు సంస్కరణలను పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మరింత చేరువ అవుతామన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ గౌస్ అలనీ కు పోలీసులు అధికారులు, వీడుకోలు పలికారు. గౌస్ అలం ఏడాది కాలంలో చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా క్రిమినల్ యాక్టివిటీస్ లేకుండా నేరాలను నియంత్రించడం, శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీచర్యలు తీసుకుంటామన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీకి అదనపు ఎస్పీ బి సురేందర్రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, ఇన్స్పెక్టర్లు సునీల్ రావు, కరుణాకర్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ తోట మల్లేష్ , పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.

క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

-ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి

-పబ్లిక్ సర్వెంట్స్ ప్రీమియర్ లీగ్-2025" క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హైద్రాబాద్ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); "పబ్లిక్ సర్వెంట్స్ ప్రీమియర్ లీగ్-2025" క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) మరియు ఢిల్లీలో తెలంగాణా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి శ్రీ ఏపీ జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణా ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ మరియు జి.ఎస్.టీ డిపార్ట్ మెంట్ మధ్య ప్రారంభ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించి,క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ ఏపీ. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామస్థాయి నుండి ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయడం జరుగుతుందన్నారు. క్రీడల అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గత ఏడాది కాలంలోనే క్రీడల్లో విప్లవాత్మకమైన మార్పులు సాధించిన తెలంగాణ రాష్ట్రం రానున్న రోజుల్లో మరింత క్రీడాభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కమిషనర్ శ్రీమతి ధనలక్ష్మి, ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డీజీకే పావని, డాక్టర్ హరికృష్ణ డాక్టర్ మీరా, టోర్నమెంట్ ఆర్గనైజర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రమజాన్ మాసం..వరాల వసంతం

- ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ

ఖమ్మం, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): రమజాన్ మహామాసం

వరాలు కురిపించే మాసమని, ఈ నెలలో ప్రతి ఒక్కరూ ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపాలని, ధాన ధర్మాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక ఘనంగా జరిగింది. తరావీహ్ నమాజ్ లో కేవలం తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖత్మే ఖురాన్ సందర్భంగా దువా చేయడానికి ముందు జరిగిన ఆధ్యాత్మిక సభలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ప్రధాన ఉపన్యాసం చేశారు. మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది.. అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు రమజాన్ కు మించిన మాసం మరొకటి లేదన్నారు. ఈ నెలలో ఒక సత్కార్యం చేస్తే ఏడు రెట్ల పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. అందుకే ఈ మాసాన్ని ప్రతి ఒక్కరూ సత్కార్యాల తో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మనిషి ఎప్పటికీ అల్లాహ్ పై విశ్వాసం కోల్పోవద్దని, ఆయనను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఏది అడిగితే అది పొందవచ్చని అన్నారు. ఖురాన్ పఠనం మాత్రమే పూర్తయిందని తరావీహ్ నమాజ్ ప్రతి ఒక్కరూ రమజాన్ నెలంతా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ నమాజ్ లో ఖురాన్ వినడం ప్రతి ఒక్కరికీ విధిగా నిర్ణయించబడిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రమజాన్ ప్రాధాన్యతను గుర్తించి మెసులుకోవాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ సూచించా రు. అంతకు ముందు మదర్సాలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు నగరంలోని వలు ప్రాంతాల ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో అష్టల్ హసన్, సయ్యద్ ఇస్మాయిల్, యాకుబ్ పాషా, ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గతంలో ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి.. మంద కృష్ణ మాదిగ డిమాండ్

హైదరాబాద్, మార్చి 10: ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకూ ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని అన్నారు.

ఎమ్మార్పీఎన్, ఎంఎన్‌పీ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద సోమవారం జరిగిన రిలే నిరాహార దీక్షలకు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని గతంలో ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టం (రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ 2000) రూపొందించారని తెలిపారు. ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4వ నిబంధనను పొందుపరిచారని చెప్పారు. ఆ చట్టాన్ని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించాలని సూచించారు. గతంలో ఇచ్చిన నోటిషికేషన్‌లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని రేవంత్‌రెడ్డి చూపెడితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారని, వర్గీకరణ అమలు తీర్పును అమలు చేయడానికి కొర్రీలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు కాంగ్రెస్సే అధికారంలో ఉందని గుర్తుచేశారు.

ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఓ వైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెబుతూనే.. మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని అన్నారు. గ్రూప్ 1, 2, 3, డబ్ల్యూహెచ్‌వో, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ తదితర అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు దీక్షలు కొనసాగుతున్నాయని తర్వాత శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. తహశీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముట్టడిలు చేపడతామని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్ట్‌కు రూ.50వేల ఆర్థిక సాయం

పెద్దపల్లి, మార్చి 10: పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరామపూర్ మండలం చిన్నరాత్ పల్లికి చెందిన జర్నలిస్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆయనకు పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగెల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారుల నుంచి సేకరించిన నగదును జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డితో కలిసి కాల్వ శ్రీరాంపూర్ లోని రాజశేఖర్ నివాసానికి వెళ్లి అందజేశారు. రోడ్డు ప్రమాదంలో రాజశేఖర్ తీవ్రంగా గాయపడి కాలును కోల్పోవడం దురదృష్టకరమన్నారు. అధికారుల సంఘం తరఫున రాజశేఖర్ ను అందరి సహకారంతో ఆదుకుంటామన్నారు.

ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉంచొద్దు : కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, మార్చి 10 : ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్‌లో ప్రజా ఫిర్యాదులు, వినతులు పరిష్కరించాలన్నారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఇవాళ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.

అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు వెరుగైన సేవలు అందించా లని ఆదేశించారు. ప్రజావాణికి 60 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

33 జిల్లాల్లో భారీ రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను ఆవిష్కరించిన శాతవాహన యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్..

కరీంనగర్, మార్చి 10: (నేటి నిజం ప్రతినిధి) ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు , యువ వీరకిశోరాల బలిదాన దినోత్సవం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిఫా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకు చేపట్టనున్న రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను సోమవారం రోజున శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం, బ్రిటిష్ పాలన కబంధ హస్తాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలర్పించి , త్యాగదనులైన ఎందరో మహానుభావులు ఉన్నారని , వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరవలేవన్నారు. వారి స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే దేశ సమైక్యత , సమగ్రతను కాపాడుతూ సాంస్కృతి క సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. నిఫా అధ్యక్ష, కార్యదర్శులు కే యాదవ రాజు, కోలగని శ్రీనివాస్ లు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో , భారతదేశంలో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో మార్చి 16 నుండి 23 వరకు అంతర్జాతీయ రక్తదాన శిబిరాల నిర్వాహనకు ఏర్పాట్లుజరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ , నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిటీస్ ,వివిధ కళాశాలల జాతీయ సేవా పథక బాధ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్స్, వివిధ స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాల సహకారంతో 150 రక్తదాన శిబిరాలను తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రర్ జె రవికుమార్, ఓ ఎస్ డి . డి ఆర్ హరికాంత్ , ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ గోపికృష్ణ, నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

- ఊటుపల్లి పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

భద్రాద్రికొత్తగూడెం, మార్చి 10 (నేటి నిజం ప్రతినిధి) : అన్నపురెడ్డిపల్లి మండలం జానకీపురం రంగాపురం గ్రామాలలో రాష్ట్రప్రభుత్వం పేదప్రజలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగమైన ఇందిరమ్మ ఇండ్లను మండలంలో పైలట్ ప్రాజెక్టు గా ఎంపికైన ఊటుపల్లి పంచాయతీలో సోమవారం శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ గ్రామపంచాయతీలలో 45 రోజులలోపు ఇంటినిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జానకీపురంలో సత్తెమ్మ తల్లి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం వారి చేతులతో ప్రారంభించారు. మండల కేంద్రంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు ఆలయకమిటీ సభ్యులు గ్రామపెద్దలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారపార్టీ నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

సుల్తానాబాద్ రూరల్ మార్చి 10 : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష పాడ్స్ ,(ఇలీజీఏ జూజీటబ) పెన్నులను అందజేశారు. సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి, కనుకుల, రేగడి మద్దికుంట గ్రామాలలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ సోమవారం పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై మాట్లాడారు.

యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు ఎలగందుల మల్లేశం, తూడి రామస్వామి, రమేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు లింగయ్య , రాధ స్వామి, ఉమ రాణి, శ్రీగిరి తిరుపతి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.